మొదటి పేజి తరువాయి

## సీఎం చంద్రబాబు అభినందించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేశ్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలోకి పెట్టుబడులను ఆకర్షించేందుకు తాను జరిపిన ముంబై పర్యటనను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించడంపై రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేశ్ ఆనందం వ్యక్తం చేశారు. సీఎం ప్రశంసలు తనలో మరింత ఉత్సాహాన్ని నింపాయని ఆయన తెలిపారు. ముంబయిలో జరిగిన ఐఏఏపీఐ ఎక్స్‌పోలో తాను పాల్గొని, రాష్ట్ర పర్యాటక పాలసీ, పెట్టుబడిదారులకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించినట్లు మంత్రి తెలిపారు. దీనికి అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. ప్రముఖ సంస్థ 'మోడ్రన్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్' విశాఖపట్నంలో రూ.100 కోట్ల పెట్టుబడితో ఒక భారీ అమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినట్లు వెల్లడించారు. ఈ పర్యటనలోనే ఏఐ ఆధారిత సినిమా, స్కిల్ డెవలప్‌మెంట్ అవకాశాలపై యూరోస్ సంస్థ ప్రతినిధులతో ఫలప్రదమైన చర్చలు జరిపినట్లు దుర్గేశ్ వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశంతో అమరావతిలో 'క్రియేటివ్ సిటీ'ని ఏర్పాటు చేసి, రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీకి కొత్త అవకాశాలు సృష్టించేందుకు అన్ని రకాలుగా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఇఫ్తార్ విందులు సరే... రంజాన్ తోఫా ఏది

అమరావతి : ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందులు బాగానే ఉన్నాయని, కానీ పేద ముస్లింలకు ఇస్తానన్న 'రంజాన్ తోఫా' సంగతేంటని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'చంద్రన్న తోఫా' ఇస్తామని చెప్పి, రెండేళ్లుగా ఎందుకు అమలు చేయడం లేదని ఆమె నిలదీశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ప్రభుత్వానికి, 12 లక్షల పేద ముస్లిం కుటుంబాలకు తోఫా ఇవ్వడానికి అవసరమైన రూ.65 కోట్లు బరువయ్యాయా?" అని విమర్శించారు. గతంలో తోఫా ఇవ్వనందుకు జగన్‌కు ముస్లింలు బుద్ధి చెప్పారని, ఇప్పుడు మీకు ఎలా చెప్పాలో ఆలోచించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం చెబుతున్న మైనారిటీ సంక్షేమం అంతా బూటకమని షర్మిల ఆరోపించారు. "చంద్రబాబు ప్రధాని మోదీకి వణుకుతున్నారు. బీజేపీకి, ఆర్ఎస్ఎస్ భావజాలానికి ముఖ్యమంత్రి గులాంగిరీ చేస్తున్నారు. మైనారిటీలకు నిధులిస్తే తమ సంక్షేమం ఎక్కడ ఆగిపోతుందోనని భయపడుతున్నారు" అని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకు మైనారిటీల అభివృద్ధిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## మీరు బెంగాల్‌ను ప్రేమిస్తే, బెంగాల్ కూడా మిమ్మల్ని ప్రేమిస్తుంది...

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "బెంగాల్‌లో అన్ని భాషల ప్రజలు కలిసిమెలిసి శాంతియుతంగా ఉంటారు. కానీ, బెంగాల్‌ను ప్రేమించే వారిని బెంగాలీలు కూడా ప్రేమిస్తారన్నది ముఖ్యం. ఇది బెంగాలీల నైజం" అని వివరించారు. దీనికి గవర్నర్ రవి స్పందిస్తూ.. "పశ్చిమ బెంగాల్ దేశానికి మేధో, సాంస్కృతిక రాజధాని అనేది నిజం" అని అన్నారు. మమత చేసిన ఈ వ్యాఖ్యల వెనుక బలమైన రాజకీయ సందేశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా లేదా రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించేలా రాజ్ భవన్ నుంచి ఎలాంటి చర్యలు ఉండకూడదనేది ఆ సందేశం సారాంశం అని విశ్లేషిస్తున్నారు. గతంలో గవర్నర్‌గా పనిచేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ (ప్రస్తుత ఉపరాష్ట్రపతి), ఆ తర్వాత వచ్చిన సి.వి. ఆనంద బోస్‌ల హయాంలోనూ రాష్ట్ర ప్రభుత్వానికి, రాజ్ భవన్‌కు మధ్య తీవ్రమైన ఘర్షణ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో మమత వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మార్చి 5న సి.వి. ఆనంద బోస్ గవర్నర్ పదవికి అనూహ్యంగా రాజీనామా చేయగా, అదే రోజు సాయంత్రం ఆయన స్థానంలో రవిని నియమిస్తున్నట్లు ప్రకటన వెలువడింది. మాజీ ఐబీ అధికారి ఆర్ఎన్ రవి... ఇటీవల వరకు తమిళనాడుకు గవర్నర్ గా వ్యవహరించారు. బుధవారం కోల్‌కతాకు చేరుకున్న రవి, గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో, 2011 అసెంబ్లీ ఎన్నికలకు ముందు మరో మాజీ ఐబీ చీఫ్ ఎం.కె. నారాయణన్ కూడా బెంగాల్ గవర్నర్‌గా పనిచేయడం గమనార్హం.

## హైటెక్ సిటీలో నెట్‌ఫ్లిక్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి

అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. తెలంగాణ అంటేనే బిజినెస్ అని, ఇక్కడ పెట్టుబడులకు పూర్తి రక్షణ ఉంటుందని భరోసా ఇచ్చారు. తనకు చిన్నప్పటి నుంచి సినిమాలు అంటే చాలా ఇష్టమని ముఖ్యమంత్రి తెలిపారు. తన చిన్నప్పటి బ్లాక్ అండ్ వైట్ టీవీలు, వీసీఆర్‌ల నుంచి నేడు 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్', 'కల్కి' వంటి అంతర్జాతీయ స్థాయి సినిమాల వరకు వచ్చిన మార్పులను సీఎం గుర్తుచేసుకున్నారు. చెన్నై నుంచి టాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తెచ్చిన ఎన్టీఆర్, ఏఎన్నార్‌ల కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, హీరో రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులు, పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.


## గ్యాస్ కొరత.. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకే

కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తవమని తెలిపారు. రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, చమురు కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం సమీక్షిస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్రంలో రోజూ ఎన్ని కమర్షియల్ సిలిండర్లు అవసరం, సరఫరా ఏ మేరకు ఉంది, గ్యాస్ కొరతకు గల కారణాలు, అందుకు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టేందుకున్న మార్గాలన్నింటిపై చర్చించనున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అలాగే పూర్తి వివరాలతో రావాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులతోపాటు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. మరో వైపు.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్, చమురుకు తీవ్ర కొరత ఏర్పడింది. గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేంద్రం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో హోటళ్లు, హాస్టల్స్, మెస్‌లకు అవసరమైన మేర కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో నగరంలో చాలా ప్రాంతాల్లో అవి మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం శుక్రవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు.

## కల్వకుంట్ల కవిత ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు

ఈ క్రమంలోనే సీబీఐ అధికారులు కవితకు సమన్లు అందించారు. ఈ అంశంపై కవిత ఎక్స్ వేదికగా స్పందిస్తూ... "ఈరోజు మధ్యాహ్నం సీబీఐ అధికారులు నాకు నోటీసులు అందజేశారు. దీనిపై నా లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నాను. చట్టంపై నాకు నమ్మకం ఉంది. విచారణకు సంపూర్ణంగా సహకరిస్తాను" అని పేర్కొన్నారు.

## తెలంగాణలో ఒంటిపూట బడులు.. ఈ నెల 15 నుంచి కొత్త వేళలు




రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు ఒంటిపూట విధానంలోనే నడుస్తాయి. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మాత్రమే పనిచేస్తాయి. తరగతులు ముగిసిన వెంటనే మధ్యాహ్నం 12:30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తారు. అయితే, పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు యథావిధిగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అలాగే, పదో తరగతి పరీక్షా కేంద్రాలుగా ఉన్న పాఠశాలలు పరీక్షలు జరిగే రోజుల్లో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేయాల్సి ఉంటుంది. మిగతా రోజుల్లో ఈ కేంద్రాలు కూడా సాధారణ హాఫ్‌డే టైమింగ్స్‌ను పాటిస్తాయి.

# చాలా ఫిర్యాదులున్నాయి - ఫారెస్ట్ అధికారులు పీపుల్స్ ఫ్రెండ్లీగా మారాలి

మొదటి పేజి తరువాయి

పోలీస్ పీపుల్స్ ఫ్రెండ్లీగా మారారు కానీ ఫారెస్ట్ మారలేకపోతోందంటూ కామెంట్ చేశారు. అటవీ శాఖ అధికారుల తీరు వల్ల ఇటీవల కాలంలో ఏర్పడ్డ ఇబ్బందులను సమావేశంలో సీఎం ప్రస్తావించారు. హిందూపూర్ వద్ద ఎలక్ట్రానిక్ సిటీ ఏర్పాటుకు ఆలోచిస్తున్నామని వెల్లడించారు.

టవీశాఖపై చాలా ఫిర్యాదులు వస్తున్నాయి - అధికారులు పీపుల్స్ ఫ్రెండ్లీగా మారాలి : చంద్రబాబు

అటవీ శాఖపై అనేక ఫిర్యాదులు : అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు అటవీ శాఖ సహకరించాలి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అటవీ శాఖ విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. దీనిపై ఇప్పటికే ఉపముఖ్యమంత్రితో మాట్లాడానని, మళ్లీ మరోసారి మాట్లడతానన్నారు. గ్రీన్ కవర్ పెంచండి, బయోడైవర్సిటీకి వెళ్లాలి, ప్రజలు ఆహ్లాదంగా పర్యటించేందుకు ఉపయుక్తంగా పరిస్థితులు మారాలని సూచించారు. ఫారెస్టు అధికారులు జిల్లా కలెక్టర్ కిందే పని చేయాలని గుర్తుంచుకోవాలని చంద్రబాబు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగానే పర్యావరణహిత ప్రాజెక్టులకు సహకరించాలని సూచించారు. సర్వే చేస్తున్న సమయంలో ప్రైవేటు, అటవీ, ఎండోమెంట్ తదితర క్లాసిఫికేషన్ల ప్రకారం రిజర్వు ల్యాండ్ ను గుర్తించాలన్నారు. కొందరు అటవీ శాఖ అధికారుల ఇంప్రాక్టికల్ థింకింగ్ వల్ల ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. ఆ రోజు తొక్కిసలాట అయ్యే పరిస్థితి : గిరిజన ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ఎలా అని ప్రశ్నించారు. శ్రీశైలంలో వస్తున్న భక్తులను అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు, ఆ తర్వాత రోజు తొక్కిసలాట అయ్యే పరిస్థితి వచ్చిందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, బద్వేలులోనూ అటవీ శాఖ ఇదే తరహాలో వ్యవహరించిందని మండిపడ్డారు. "అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు అటవీ శాఖ సహకరించాలి. ఈసారి అటవీశాఖ విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై డిప్యూటీ సీఎంతో మాట్లాడాను, మళ్లీ మరోసారి మాట్లాడతాను. గ్రీన్ కవర్ పెంచండి, బయోడైవర్సిటీకి వెళ్లాలి. ప్రజలు ఆహ్లాదంగా పర్యటించేందుకు ఉపయుక్తంగా పరిస్థితులు మారాలి.ప్రైవేటు, అటవీ, ఎండోమెంట్ క్లాసిఫికేషన్ల ప్రకారం రిజర్వు ల్యాండ్‌ను గుర్తించాలి. కొందరు అటవీ అధికారుల ఇంప్రాక్టికల్ థింకింగ్ వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. గిరిజన ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ఎలా?". - చంద్రబాబు, సీఎం ఈసారి వేసవి ప్రభావం ఎక్కువ : మరోవైపు వైద్యారోగ్యం, సంజీవని ప్రాజెక్టు, ఆర్టీఐహెచ్ ఇంటిగ్రేషన్, హీట్ వేవ్స్ పై కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు. తక్కువ వ్యయంతో పోర్టబుల్ గా ఉండేలా మెడ్ టెక్ టూల్స్ తయారు చేయాలని సూచించారు. ఆర్టీఐహెచ్ ద్వారా మరిన్ని ఆవిష్కరణల్ని చేసి ప్రజారోగ్యం కోసం వినియోగిద్దామన్నారు. ఈసారి వేసవి ప్రభావం ఎక్కువ ఉంటుందని అంచనాలు ఉన్నాయన్న సీఎం, వడగాలుల వల్ల విషయంలో ముందుగానే ప్రచారం చేపట్టాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు జాగ్రత్తలు : ఎండలో పని చేసే ఉపాధి హామీ కూలీలకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదని తెలిపారు. పశువులకు నీటి తొట్టెలను పెద్ద ఎత్తున నిర్మించాం, ఆ తొట్టెల్లో నీళ్లు నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి పశు బీమా పథకాన్ని కూడా సమర్థంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అలాగే పెట్టుబడులు పెట్టే వారెవరో గుర్తించి వారిని కలెక్టర్లు, మంత్రులు సంప్రదించే పరిస్థితి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు. అదే విధంగా హైదరాబాద్ ను ప్రమోట్ చేయడం వల్లే ఖ్యాదీ వచ్చిందని గుర్తు చేశారు. జిల్లాల్లో వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాలు, తలసరి ఆదాయం ఎంతమేర పెంచాం అన్నదానిపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలని సూచించారు. తదుపరి సమావేశం నుంచి ఏ జిల్లా కలెక్టర్ ఎంతమేర పరిశ్రమల్ని ప్రోత్సహించారన్న దానిపై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు.

# భారత్ పై నిందలు మోపడం పాక్‌కు అలవాటే

మొదటి పేజి తరువాయి

దేశం మాటలకు విశ్వసనీయత లేదని తెలిపారు. పాక్ ఎన్ని కథలు సృష్టించినా వాస్తవాలను మార్చలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.

దాడుల్లో మహిళలు, పిల్లలు మరణించడం బాధాకరం : భారత్

మరోవైపు, అఫ్గాన్ భూభాగంపై పాకిస్థాన్ చేసిన వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. దాడుల్లో మహిళలు, పిల్లలు మరణించడంపై ఆందోళన వ్యక్తం చేసింది. పవిత్రమైన రంజాన్ మాసంలో దాడులు జరపడంపై విచారం వ్యక్తం చేసింది. అఫ్గానిస్థాన్ సార్వభౌమత్వానికి, సమగ్రతకు, స్వాతంత్ర్యానికి భారత్ పూర్తి మద్దతు ఉంటుందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

మా సహనానికి హద్దులు దాటిపోయాయి!

మరోవైపు, పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ మధ్య కొద్దిరోజులుగా జరుగుతున్న ఉద్రిక్తతలు పరిస్థితులు తీవ్ర రూపం దాల్చాయి. ఫిబ్రవరిలో ఇరు దేశాల మధ్య ఉన్న (డ్యూరాండ్ లైన్) సరిహద్దు ప్రాంతంలో వైమానిక దాడులు జరిగాయి. ఫిబ్రవరి 27న అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్ సహా పలు ప్రాంతాలపై పాక్ వైమానిక దాడులు జరిపినట్లు సమాచారం. అయితే, ఈ దాడులపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ స్పందిస్తూ, తమ సహనానికి హద్దులు దాటిపోయాయని



ఆయన వ్యాఖ్యానించారు. అఫ్గానిస్థాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వం అంతర్జాతీయ ఉగ్రవాదులను ఆశ్రయం కల్పిస్తోందని ఆరోపించారు. ఫిబ్రవరి 26న డ్యూరాండ్ రేఖ వెంబడి జరిగిన ప్రతీకార చర్యల్లో 55 మంది పాకిస్థాన్ సైనికులు మరణించారని అఫ్గానిస్థాన్ జాతీయ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2021లో అఫ్గాన్ లో తాలిబన్లు మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ముఖ్యంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న తెహ్రీకే తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) అనే ఉగ్రవాద సంస్థకు అఫ్గానిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని పాక్ ఆరోపిస్తోంది. కాగా, టీటీపీ 2007లో పాక్ లో ఉద్భవించింది. అఫ్గాన్ లోని తాలిబన్ నుంచి వేరుగా ఉంది.

హర్మూజ్ లో నౌకల భద్రతపై ఇరాన్ తో మాట్లాడిన జైశంకర్

ఇదిలా ఉండగా, హర్మూజ్ జలసంధిలో నౌకల భద్రతపై విదేశాంగమంత్రి జైశంకర్, ఇరాన్ విదేశాంగమంత్రితో చర్చించారని రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. దేశ ఇంధన భద్రతకు సంబంధించిన అంశాలపైనా చర్చలు జరిపినట్లు తెలిపింది. ఇంధన సరఫరాలో స్థిరత్వం కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించింది. ఇప్పటికే ఇరాన్ నుంచి అనేక మంది భారతీయులు సురక్షితంగా భారత్‌కు చేరుకున్నారని తెలిపారు. భూమార్గాల ద్వారా ఇరాన్‌ను వీడాలనుకునే వారు టెహ్రాన్‌లో భారత రాయబార కార్యాలయం ఆదేశాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. "ఇటీవల కాలంలో విదేశాంగమంత్రి జైశంకర్, ఇరాన్ విదేశాంగ మంత్రితో మూడు సార్లు మాట్లాడారు. చివరి సారి మాట్లాడినప్పుడు నౌకల భద్రత సహా దేశ ఇంధన భద్రతకు సంబంధించిన అంశాలపై చర్చించారు. దాదాపు 9వేల మంది భారతీయులు ఇరాన్‌లో ఉన్నారు. జనవరి 14, ఫిబ్రవరి 23న జారీ చేసిన అడ్వైజరీల కారణంగా అనేక మంది భారతీయులు ముఖ్యంగా విద్యార్థులు ఇరాన్‌ను వీడి భారత్ చేరుకున్నారు. టెహ్రాన్‌లో చిక్కుకున్న విద్యార్థులు, యాత్రికులను ఇరాన్‌లోనే సురక్షిత ప్రాంతాలకు తరలించాం. అజర్‌బైజాన్, అర్మేనియాకు ప్రయాణించాలనుకునే భారతీయ పౌరులకు సాయం చేస్తున్నాం. అక్కడి నుంచి విమానాల్లో భారత్ కు రావడానికి సహాయం చేస్తున్నాం" రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు.

# భారత్ ఎవరి దగ్గర చమురు కొనాలో అమెరికా ఎలా నిర్ణయిస్తుంది'

మొదటి పేజి తరువాయి

జల సంధి నుంచి పెద్దఎత్తున దిగుమతులు జరగాల్సి ఉందన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తపరిస్థితుల నేపథ్యంలో హోర్ముజ్ జలసంధి నుంచి దిగుమతులు ఆగిపోయాయని తెలిపారు. భారత్ ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా ఎలా నిర్ణయిస్తుందని ప్రశ్నించారు. రష్యా నుంచి చమురు కొనుగోలుపై అమెరికా జోక్యం ఎందుకని నిలదీశారు. ఈ అంశంపై ఆలోచించగా ఎప్‌స్టీన్ ఫైల్స్ రూపంలో తనకు సమాధానం దొరికిందని పేర్కొన్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ ప్రభావం ఎల్‌పీజీ దిగుమతులపై పడినట్లు ఉందని రాహుల్‌గాంధీ అనుమానం వ్యక్తం చేశారు.

రూల్స్ ప్రకారం ఇలా మాట్లాడకూడదు: ఓం బిర్లా

అయితే రాహుల్ గాంధీ మాట్లాడుతుండగా, స్పీకర్ ఓం బిర్లా ఆయనను వారించారు. "దేశంలో నెలకొన్న గ్యాస్ కొరతపై మాట్లాడేందుకు అనుమతి కోరుతూ రాహుల్ గాంధీ ఇచ్చిన నోటీసు ప్రతి నా దగ్గర ఉంది. ఆ విషయంపై మాట్లాడడానికి నేను ఆయనకు అనుమతి ఇచ్చాను. అయితే, బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా ఉండి కూడా, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఇతర అంశాలపై చర్చించడం పార్లమెంట్ నియమ, నిబంధనలకు, విధానాలకు విరుద్ధం. నేను మీకు (రాహుల్ గాంధీ) మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. పార్లమెంట్ ఈ విధంగా పనిచేయదు. పార్లమెంట్ కేవలం నియమనిబంధనలు, విధానాలకు అనుగుణంగానే పనిచేస్తుంది" అని అన్నారు.నో ప్రోబ్లమ్ రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు కేంద్ర పెట్రోలియం శాఖామంత్రి హర్దీప్ సింగ్ పురి సమాధానం ఇచ్చారు. దేశంలో గృహ వినియోగదారులకు అందించే వంట గ్యాస్ (ఎల్ పీజీ) సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. తాము ఎప్పటికప్పుడు పరిస్థితులను చక్కదిద్దుతున్నామన్నారు. అంతేకాదు పెట్రోల్, డీజిల్, ఏటీఎఫ్ సరఫరాలో కూడా ఎలాంటి కొరత లేదని స్పష్టంచేశారు. దేశీయ రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని చెప్పారు. కాగా, భారత్ 60 శాతం ఎల్‌పీజీని గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్టు హర్దీప్‌సింగ్ పేర్కొన్నారు. సిలిండర్ల సరఫరాలో ఆస్పత్రులు, విద్యాసంస్థలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సిలిండర్ బుకింగ్‌కు నగరాల్లో 25, గ్రామాల్లో 45 రోజుల గడువు విధించినట్టు వెల్లడించారు. వాణిజ్య సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌లో



విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హర్మూజ్ జలసంధి నుంచి నౌకలు ఆగిపోవడం ఇదే తొలిసారని, ప్రపంచం ఇలాంటి చమురు సంక్షోభం ఎన్నడూ చూడలేదని హర్దీప్‌సింగ్ పేర్కొన్నారు."ఇది వదంతులు వ్యాప్తి చేయడానికి లేదా తప్పుడు కథనాలు సృష్టించడానికి తగిన సమయం కాదు. చరిత్రలోనే అత్యంత తీవ్రమైన ప్రపంచ ఇంధన సంక్షోభాన్ని ప్రస్తుతం భారతదేశం ఎదుర్కొంటోంది. అయినప్పటికీ నిత్యావసరాల సరఫరా కొనసాగుతోంది. గృహాలకు, వ్యవసాయ రంగానికి గ్యాస్ సరఫరాలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ఎల్‌పీజీ ఉత్పత్తిని ఇప్పటికే 28 శాతం మేర పెంచాం. ఈ క్లిష్ట సమయంలో భారతీయులందరూ ఏకతాటిపై నిలిచి, మన ఇంధన యోధులకు (ఎనర్జీ వారియర్స్)కు, ఈ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటున్న సంస్థలకు, దేశానికి అండగా నిలవాలి" అని హర్దీప్ సింగ్ కోరారు.

# బద్రీనాథ్, కేదార్‌నాథ్ సహా 47 గుడుల్లోకి హిందూయేతరులకు నో ఎంట్రీ

మొదటి పేజి తరువాయి

ఈ ఆలయాల్లోకి హిందూయేతరుల ప్రవేశంపై నిషేధం విధిస్తున్నట్లు బద్రీనాథ్-కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ (బీకేటీసీ) ప్రకటించింది. బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాలతో పాటు కమిటీ పరిధిలోకి వచ్చే 47 దేవాలయాల్లోనూ ఇదే ఎంట్రీ నిబంధన వర్తిస్తుందని వెల్లడించింది. 2026 జనవరిలో ఉత్తరాఖండ్‌లోని గంగా సభ 'హర్ కీ పౌడీ' ఘాట్‌కు హిందువులు కాని వారి ప్రవేశాన్ని నిషేధించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలో 'హర్ కీ పౌడీ' ఘాట్‌లోని పలుచోట్ల హిందూయేతరులకు ప్రవేశం లేదని బోర్డులు కూడా పెట్టింది. దీంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఆ తర్వాత చార్‌ధామ్‌లోకి హిందువులు కాని వారిని అనుమతించకూడదని డిమాండ్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ఛైర్మన్ హేమంత్ ద్వివేది ఈ ఏడాది జనవరిలో కీలక ప్రకటన చేశారు. బీకేటీసీ పరిధిలో ఉన్న దేవాలయాలలో హిందూయేతరుల ప్రవేశాన్ని నిషేధించే తీర్మానాన్ని ఆమోదిస్తామని అన్నారు.

బద్రీనాథ్, కేదార్‌నాథ్ సహా 47 గుడుల్లోకి హిందూయేతరులకు నో ఎంట్రీ (జుంప దీష్టుతీఫ్)

బడ్జెట్ సమావేశంలో నిర్ణయం

మార్చి 10న డెహ్రాడూన్‌లోని బీకేటీసీ క్యాంప్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం జరిగింది. బీకేటీసీ అధ్యక్షుడు హేమంత్ ద్వివేది అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.121.7 కోట్ల బడ్జెట్‌ను ఆమోదించారు. అలాగే బీకేటీసీ పరిధిలోని బద్రీనాథ్, కేదార్‌నాథ్‌తో సహా 47 దేవాలయాల్లోకి



హిందూయేతరుల ప్రవేశాన్ని నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే : అసదుద్దీన్ ఓవైసీ

ఈ నిర్ణయంపై ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు. హరిద్వార్‌లో హిందూయేతరుల ప్రవేశంపై నిషేధం విధిస్తూ పోస్టర్లు వేయడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమేనని ఓవైసీ అన్నారు. ఇది అంటరానితనం, సమానత్వ హక్కును ప్రత్యక్షంగా ఉల్లంఘించడమేనని అభిప్రాయపడ్డారు. అటువంటి భావజాలాన్ని కలిగి ఉండటం అంటే చట్టాన్ని ఉల్లంఘించడమేనన్నారు. మరోవైపు, ఇటువంటి ఆంక్షలు సమాజంలో విభజనను తీవ్రతరం చేస్తాయని జమియత్ ఉలేమా-ఎ-హింద్ అధ్యక్షుడు అర్షద్ మదానీ తెలిపారు. ఇది భారతదేశ సంస్కృతి, పరస్పర గౌరవ స్ఫూర్తికి విరుద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆలయాల్లోకి హిందూయేతరుల ప్రవేశంపై నిషేధం విధించడాన్ని ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇమామ్ డాక్టర్ ఇమామ్ ఉమర్ అహ్మద్ సమర్థించారు. ఇది మతానికి సంబంధించిన విషయమని అన్నారు. హిందూయేతరులు గుడిలోకి ప్రవేశించకూడదని ఆలయ కమిటీ నిర్ణయిస్తే, ఎవరూ అభ్యంతరం చెప్పకూడదని పేర్కొన్నారు. మక్కా, మదీనాలో ముస్లిమేతరులకు అనుమతి లేదని, దానికి ఎవరూ అభ్యంతరం చెప్పలేదని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి మతపరమైన విషయాల్లో రాజకీయాలు ఉండకూడదని అభిప్రాయపడ్డారు. సీఎం ఏమన్నారంటే? అయితే బీకేటీసీ తీసుకున్న నిర్ణయంపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ స్పందించారు. మతపరమైన ప్రదేశాలను నిర్వహించే సంస్థలు, వ్యక్తులతో సంప్రదించిన తర్వాత ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో అన్ని మతపరమైన, పవిత్ర స్థలాలను తీర్థ సభ, గంగా సభ, కేదార్ సభ, బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ, పూజ్య సంత్ సమాజ్ నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం వారందరి అభిప్రాయాలు ఆధారంగా ముందుకు సాగుతుందని వెల్లడించారు.

'రాజ్యాంగం ప్రకారం ఈ నిర్ణయం'

హిందూ మతం, సనాతన ధర్మాన్ని పాటించేవారిని కేదార్‌నాథ్, బద్రీనాథ్‌కు స్వాగతిస్తున్నామని బీకేటీసీ అధ్యక్షుడు హేమంత్ ద్వివేది తెలిపారు. అయితే సనాతన ధర్మాన్ని పాటించని వారు ఆలయంలోకి ప్రవేశించాన్ని పూర్తిగా నిషేధించామని చెప్పారు. రాజ్యాంగం ప్రకారమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. సనాతన ధర్మం, హిందూ మత ప్రదేశాలు దేశానికి ఆత్మలాంటివని అభిప్రాయపడ్డారు.

ఏప్రిల్ 19న చార్‌ధామ్ యాత్ర ప్రారంభం

చార్‌ధామ్ యాత్ర ఈ ఏడాది ఏప్రిల్ 19న ప్రారంభం కానుంది. ఆ రోజున గంగోత్రి, యమునోత్రి ఆలయాలను తెరుస్తారు. యాత్రికుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మార్చి 6న ప్రారంభమైంది. చార్‌ధామ్ యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

# దేశంలోనే తొలి అటానమస్ షిప్ యార్డ్... జువ్వలదిన్నెలో శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును అభివృద్ధి చేయనుంది. శంకుస్థాపన కార్యక్రమానికి జువ్వలదిన్నె చేరుకున్న మంత్రి లోకేశ్ కు సాగర్ డిఫెన్స్ సంస్థ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సందర్శించి, ప్రాజెక్ట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం కూటమి ప్రభుత్వం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ సమీపంలో 29.58 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఇందులో 7.58 ఎకరాల వాటర్ ఫ్రంట్ ల్యాండ్ కూడా ఉండటం విశేషం. మొదటి దశలో సాగర్ డిఫెన్స్ సంస్థ రూ.45 కోట్ల పెట్టుబడి పెట్టనుండగా, దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వెయ్యి మందికి




పైగా యువతకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన-అభివృద్ధి వంటి కీలక రంగాల్లో ఉపాధి లభిస్తుంది. 2026 నవంబర్ నాటికి ఈ కేంద్రంలో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టును మొత్తం 200 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్నారు. ఈ కేంద్రం ఏర్పాటుతో బ్లూ ఎకానమీ, మారిటైం ఆవిష్కరణలు బలోపేతం కావడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌ను మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా నిలబెట్టాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అంతకుముందు, జిల్లాకు విచ్చేసిన మంత్రి నారా లోకేశ్ కు బోగోలు మండలం కప్పరాలతిప్ప వద్ద నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రశాంతి రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, పి.సునీల్ కుమార్, ఎన్.విజయశ్రీ, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఎమ్మెల్సీలు, సాగర్ డిఫెన్స్ సీఈవో కెప్టెన్ నికుంజ్ పరాశర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**విజేత,తరిగొప్పుల :** తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన సాయబోయిన అఖిల ఇటీవల మరణించగా మృతురాలి కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మధు సుధన్ రెడ్డి, ఉప సర్పంచ్ చిలివేరు మహేందర్ పరామర్శించి ఆర్థిక సహాయంగా 10 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ బృంగి శివకుమార్, తరిగొప్పుల మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కల్వరాజు, తరిగొప్పుల మండల జనరల్ సెక్రెటరీ పింగిలి ఇంద్రారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎరవెల్లి పోచయ్య, తరిగొప్పుల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎడ్ల నవీన్ కుమార్, తరిగొప్పుల గ్రామ ఉపాధ్యక్షులు చెన్నూరి మహేందర్, తరిగొప్పుల గ్రామ 13వ వార్డు మెంబర్ దామెర సునీత సృజన్ కుమార్, తరిగొప్పుల గ్రామ ఆత్మ కమిటీ మెంబర్ సుంకరి అనిల్, తరిగొప్పుల గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకరి యాదగిరి, సీనియర్ నాయకులు, దామెర లూకా, రాములు, తాటికాయల రాజు, తలకొక్కుల రవి, యువజన నాయకులు మధు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన భూదాన్ బాధితులకు తీవ్ర అన్యాయం

పైరవీ కారులకు పట్టాలు ఇచ్చారు

రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలి

అక్రమాలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విలేకరుల సమావేశంలో వెలుగుమట్ల భూదాన్ బాధితులు.




**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం వెలుగుమట్లలో నిజమైన భూదాన్ బాధితులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా, కొంతమంది అనర్హులకు, అక్రమార్కులకు, పైరవీకారులకు పట్టాలు పంపిణీ చేశారని, అసలైన బాధితులకు తీవ్ర అన్యాయం జరిగిందని భూదాన్ భూముల బాధితులు పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భూదాన్ బాధితులు సత్యనారాయణ రెడ్డి, నరగాని కోటేశ్వరరావు, రవి, సీతారాములు, కళ్యాణి, కవిత, జయమ్మ లు మాట్లాడుతూ... 8 సంవత్సరాలుగా తాము వెలుగుమట్ల భూదాన్ భూములలో గుడిసెలు వేసుకుని, ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని, కొందరు వ్యక్తులు తమ వద్ద డబ్బులు వసూలు చేసి ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పి తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు హడావుడిగా, సక్రమంగా సర్వే చేయకుండా అసలైన లబ్ధిదారులను గుర్తించకుండా, కాలనీకి చెందని వారికి పట్టాలి ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా రాత్రింబవళ్లు చీకట్లో ఉండి పాములు, తేళ్ల మధ్య నివాసం గడిపి, నీళ్లు లేక, కరెంటు లేక అనేక ఇబ్బందులు పడ్డ తమలాంటి కుటుంబాలను గుర్తించకుండా అనర్హులను ఎలా ఎంపిక చేస్తారని నిలదీశారు. సర్వం కూలిపోయి రోడ్డు పాలైన తమలాంటి వారికి అన్యాయం చేయటం సరైనది కాదన్నారు. మరొక్కసారి రీ సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి తమను ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిరికొండ కల్యాణి, గాదె భాగ్యలక్ష్మి, పసుమర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలను ఆనందంగా ప్రశాంతంగా రాయాలి

కృష్ణా మండల విద్యాధికారి నిజాముద్దీన్




**విజేత కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముదుమాల విద్యార్థులకు పదవ తరగతి పరీక్ష హాల్ టికెట్లను మరియు పరీక్షలకు అవసరమైన పరీక్ష సామాగ్రిని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఆనందంగా ప్రశాంతంగా పరీక్షలను రాయాలని అన్నారు సంవత్సర కాలం పాటు చదివిన అంశాలను ఎన్నో పరీక్షలు రాసి ఇప్పటికే మీరు సంసిద్ధంగా ఉన్నారని వారు అన్నారు పరీక్షలకు కనీసం అరగంట ముందుగా చేరుకొని ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని అన్నారు అదేవిధంగా వేసవికాలం ప్రారంభమైనందున సాత్విక హారం తీసుకొని ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ఈ విద్యా సంవత్సరం పరీక్షకు పరీక్షకు మధ్య కొంత విరామం ఇవ్వడం వల్ల ఆ సమయంలో పాఠశాలకు విచ్చేసి ఉపాధ్యాయుల సహకారంతో ఇంకా మంచిగా ప్రిపేర్ కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కురుమయ్య జనార్దన్ రెడ్డి శ్రీనివాస్ రమేష్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలోని మర్కూక్ గ్రామానికి చెందిన మంగలి బాలమ్మ (90) గురువారం మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు ఆమె కుటుంబాన్ని పరామర్శిచారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి సహకారంతో సర్పంచ్ బుల్లె రాణి మల్లేష్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబానికి ధైర్యం చెప్పి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి,బబ్బూరి శ్రీనివాస్ గౌడ్,పాపోల రాజు,సుధాకర్ రెడ్డి, పుట్ట రవి,కనకయ్య, శ్రీకాంత్ గౌడ్, మంగలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తిప్పలు తీరేది ఎన్నడో...?





**విజేత/పరకాల :** పరకాల 10వ వార్డులో ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల గల ప్రాంతాలు నీరు చేరి చెత్తాచెదారంతో నిండిపోవడంతో స్థానిక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ఉన్న వైనాల వాడ ప్రాంతంలో పరిస్థితి మరింత దారుణంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం చెత్త కుప్పలతో నిండిపోవడంతో తీవ్ర అసౌకర్య పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు చెబుతున్నారు. రోడ్ల పక్కన, ఖాళీ ప్రదేశాల్లో చెత్త, గుంతలల్లో నీరు పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతూ పరిసర ప్రాంతాలను కలుషితం చేస్తోంది. ఈ పరిస్థితుల వల్ల అక్కడ నివసించే ప్రజలు రోజూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. చెత్త ఎక్కువగా పేరుకుపోవడంతో పందులు, కుక్కలు తిరుగుతుండటం సాధారణమైందని స్థానికులు

**చెబుతున్నారు. అంతేకాకుండా పాములు కూడా సంచరిస్తుండటంతో కాలనీవాసులు**

భయాందోళనలకు గురవుతున్నారు. చిన్నపిల్లలు బయటకు వెళ్లడానికే భయపడుతున్నారని వారు తెలిపారు. స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని పదేపదే కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతం కావడంతో ప్రత్యేకంగా శుభ్రతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు. చెత్తను తరచుగా తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చెత్తను వెంటనే తొలగించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే భవిష్యత్తులో చెత్త పేరుకుపోకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కాపాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# శాంతి భద్రతే సమస్య అయితే, సాధారణ ఎన్నికలు ఎలానిర్వహిస్తున్నారు...?



ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే

**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో గురువారం కాకతీయ యూనివర్సిటీలోని మానవీయా శాస్త్ర భవనము సెమినార్ హాల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలనే అంశం పైన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ రౌండ్ టేబుల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే,పి.డి.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్న రోజుల్లో విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో విద్యార్థి సంఘం ఎన్నికల నిర్వహణపై నిషేధం విధించి 38 ఏళ్లు గడుస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ, విద్యార్థి సంఘాలకు ఎన్నికల నిర్వహించడంలో ప్రభుత్వం ఎందుకు స్పష్టత ఇవ్వలేకపోతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు 1988లో ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధం నిజాం కళాశాలలో రెండు విద్యార్థి గ్రూపుల మధ్య ఘర్షణలో “ దేవేందర్ యాదవ్” అనే విద్యార్థి హత్య జరిగిందనే నేపంతో ఈ ఎన్నికలపై నిషేధం విధించారు. 80వ దశకంలో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ఆలోచనలను మెరుగుపరిచి అభివృద్ధివైపు నడిపించాయి. ఆనాటి నుండి నేటి వరకు పాలకులు విద్యార్థి సంఘాల ఎన్నికల ఊసే ఎత్తటం లేదు. విద్యార్థులు,యువత దేశ మొదటి పౌరులుగా చెప్పుకునే మన దేశ పాలకులు భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులను సైతం తుంగలో తొక్కుతూ ఈ దేశాన్ని స్వార్థపూరితంగా పాలిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం,విద్యార్థులు యావత్ ప్రజానీకం పోరాటాలను చేసి విద్యార్థులు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న గొప్ప ఘనతగా ఈ సమాజం చూపిస్తుంది. తెలంగాణ ఒక ప్రజాస్వామ్య ఉద్యమాలకు వేదిక విద్య, ఉద్యోగం,ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాట పటిమ ఇక్కడి విద్యార్థి ఉద్యమాలకు ఉంది. ఒకప్పుడు క్యాంపసుల నుండే అనేక మంది విద్యార్థి నాయకులు దేశ రాజకీయాల్లో నాయకులుగా ఎదిగారు.యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘ నేతలుగా ఎదిగిన అనేకమంది దేశానికి ప్రధానులు, రాష్ట్రపతులు, ఆయా రాష్ట్రాలకు సీఎంలుగా ప్రజలకు సేవలందించారు. ప్రస్తుతం సెంట్రల్ వర్సిటీలు, కొన్ని రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో తప్పితే ప్రభుత్వాలు విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించడంలేదు. దీంతో సమాజానికి, దేశానికి నిస్వార్థంగా పనిచేసేందుకు రాజకీయాల్లోకి వచ్చే నాయకులు తగ్గిపోతున్నారు. అని వారు అన్నారు. 1980–85 మధ్యకాలంలో వివిధ రాష్ట్రాల్లోని విశ్వ విద్యాలయాల్లో జరిగిన కొన్ని హింసాత్మక సంఘటనల వల్ల విద్యార్థి సంఘ ఎన్నికలను ప్రభుత్వాలు రద్దుచేశాయి. తర్వాత సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం మాజీ ఎన్నికల అధికారి జె.ఎం. లింగ్డో అధ్యక్షతన ఒక కమిటీ వేసింది. 2006 సెప్టెంబర్‌లో ఆ కమిటీ ప్రతిపాదించిన రిపోర్టును అమలు చేయాలని యూనివర్సిటీలకు,కాలేజీలకు సుప్రీం కోర్టు సూచించింది. దీంతో కేంద్ర విశ్వవిద్యాలయాలైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, కేరళ, పశ్చిమబెంగాల్, అస్సాం, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లోని వర్సిటీల్లో కొన్నిచోట్ల మాత్రమే విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించకపోవడం దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల నుంచి ప్రేరణ, చైతన్యం పొంది రాజకీయాలలోకి వచ్చిన అనేక మంది సాధారణ విద్యార్థులు నేడు భారత పార్లమెంటరీ రాజకీయ వ్యవస్థలో తమ ప్రభావాన్ని చూపుతున్నారు. అయితే విద్యార్థి సంఘ ఎన్నికల జరిగిన కాలంలో విద్యార్థులందరూ సామాజిక స్పృహతో,చైతన్యంగా ఉండేవారు. నాణ్యమైన విద్యాబోధన,కాలేజీ,హాస్టల్ ఫీజులు సామాన్యుడికి కూడా అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వంతో పోరాటం చేసేవారు. విద్యా ప్రయివేటీకరణకు, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నడిచేవి. ప్రశ్నించేతత్వం ప్రతి విద్యార్థిలో ఉండటంతో విద్యా సంస్థలు బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో పనిచేసేవి. అటు సామాజిక ఉద్యమాల్లోనూ విద్యార్థులు కీలకపాత్ర పోషించేవారు.నేడు విద్యార్థి ఎన్నికలు లేకపోవడంతో వారి డిమాండ్లను లేవనెత్తడం,ఆయా యాజమాన్యాలను, ప్రభుత్వాలను సంప్రదించి,పరిష్కరించడం సవాలుగా మారింది. కొన్నేండ్లుగా తెలంగాణ లో ఉన్న యూనివర్సిటీలు,కళాశాలలకు సరైన నిధుల కేటాయింపులు లేక మౌలిక సదుపాయాలందక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రొఫెసర్ల నియామకాలు లేవు. నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ కూడా అంతే. దీంతో యూనివర్సిటీలలో విద్యాబోధన నిలిచిపోయి పరిశోధనలు కుంటు పడ్డాయి. యూనివర్సిటీల ప్రతిష్ట తుడ్చిపెట్టుకుపోతుంది. విద్యా ప్రయివేటీకర వేగవంతమ వుతున్నది. ఫీజుల దోపిడీ యథేచ్ఛగా సాగుతున్నది. ప్రయివేటు యూనివర్సిటీల ఏర్పాటుకు మొగ్గుచూపు తున్నది. నిరుద్యోగం,కులం,మతం,ప్రాంతాల పేరుతో విద్వేషాలు సృష్టించడం కూడా ఈ పదకొండేండ్ల కాలంలో పరిపాటిగా మారింది. విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేసే అనేక వైపరీత్యాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని హెచ్చరించారు లేని పక్షాన పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమ ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్,పి.డి.ఎస్.యు పూర్వ జిల్లా అధ్యక్షులు బాలరాజు, భారత్ బచావో రాజ్ మహమ్మద్, టీపీఎఫ్ కుమారస్వామి, పి.డి.ఎస్.యు అనూష,డి,ఎస్,యు శివ, బి.ఎస్.ఎఫ్ బోట్ల మనోహర్, డి.వై.ఎఫ్.ఐ తిరుపతి, డి.ఎస్.ఏ ఠాగూర్, రాకేష్ లో పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు వంగిటి మోహన్, రమణ, మహేష్, బన్నీ యూనివర్సిటీ నాయకులు రాజేష్,రాంబాబు,వెంకటేష్, సావిత్రి, కళ్యాణి, రెహానా తదితరులు పాల్గున్నారు

## కావూరి సాంబశివరావు
## మృతి పట్ల కేటీఆర్ సంతాపం

నివాళులర్పించిన బీఆర్ఎస్ నేతలు.





**విజేత ఖమ్మం ప్రతినిధి :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) హైదరాబాద్ లోని మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావూరి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేటీఆర్, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మరియు మాగంటి సునీత గోపీనాథ్ వంటి కీలక నేతలు ఉన్నారు.

## ప్రణాళికతో ఇష్టంతో చదవాలి

జిల్లా విద్యాశాఖ అధికారి విజయ






**విజేత,పాపన్నపేట :** నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం ఇష్టంతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయ సూచించారు. పాపన్నపేట మండల పరిధిలోని నాగసాని పల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి డీఈఓ విజయ మాట్లాడుతూ విద్యార్థులు కస్టపడి కాకుండా ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఇష్టంతో చదివి మంచి మార్కులతో అందరూ ఉత్తీర్ణత సాధించాలని కోరారు.ఈ సారి పరీక్షల మధ్య వ్యవధి ఎక్కువగా ఉన్నందున ఆ సమయములో ఉపాధ్యాయుల సమక్షములో చక్కగా ప్రిపేర్ అయి మంచి మార్కులు సాధించి పేరెంట్స్ కు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఈ పరీక్షలు సమయంలో ఫంక్షన్ లకు వెళ్లకుండా తప్పకుండ పాఠశాలకు హాజరు అయి చక్కగా రివిజన్ చేసుకోవాలని కోరారు. పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలకు రూ.లక్ష రూపాయల విరాళాన్ని అందజేసిన దాత వట్టం సంగమేశ్వర్ ని డీఈఓ సన్మానించారు.పదవతరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని వాలి జగదీశ్వర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండెం సుశీల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రమ్మ, ప్రధానోపాధ్యాయులు నజీరుద్దీన్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, నవీన్ కుమార్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాంకిషన్, మహిపాల్ రెడ్డి, వట్టం సంగమేశ్వర్,సాయి కృష్ణ, నాయకులుదుర్గేష్,జగదీశ్వర్, విజయ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్ కుమార్, నర్సిములు,సిద్దేశ్వర్,రేఖా, ముజీబ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి జీతాలు
## అందక ఇబ్బంది పడుతున్న 108 సిబ్బంది...!



**విజేత మామడ:** ఎటువంటి ప్రతికూల పరిస్థితిలోనైనా సమాచారం అందిన వెంటనే ప్రజలకు సేవలు అందించడంలో ముందుండే 108 అంబులెన్స్ సిబ్బందికి సమయానికి సరైన సమయానికి జీతాలు చెల్లించకపోవడం వల్ల సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి నెలా జీతాలు ఆలస్యంగా రావడం వల్ల కుటుంబ నిర్వహణ, పిల్లల చదువులు మరియు ఇతర ఆర్థిక బాధ్యతల నిర్వహణ కష్టంగా మారింది.పలువురు 108 సిబ్బంది విజేతన్యూస్ తో మాట్లాడుతూ... ప్రజలకు అత్యవసర సేవలు అందించే 108 సిబ్బంది రాత్రింబవళ్ళు కష్టపడి పనిచేస్తున్నారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న రోగులకు ఒక్క ఫోన్ కాల్ ద్వారా అందుబాటులో ఉండి సేవలు అందించే తమకు జీతాలు సమయానికి ఇవ్వడం అత్యంత అవసరం.కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కోవిడ్ రోగులకు సేవలు అందించిన ఫ్రంట్ లైన్ వర్కర్స్ అనే విషయాన్ని సంబంధిత అధికారులు గమనించి ఇకపై 108 అంబులెన్స్ సిబ్బందికి జీతాలను ప్రతి నెల మొదటివారం నుండే చెల్లించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నామని వివరించారు.

## మల్ రెడ్డి రంగారెడ్డి
## సహకారంతో అభివృద్ధి పథంలో మంచాల

తాజాగా మరో 5.30కోట్ల నిధులు మంచాల మండలానికి మంజూరు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల్లో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని మంచాల మండల అభివృద్ధికై ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధిక నిధులు తీసుకొచ్చి పనులు చేయిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు గురువారం రోజున మంచాల మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి చేస్తున్నారని అన్నారు తాజాగా మండలంలోని ఆరుట్ల గ్రామానికి 90 లక్షలు లోయపల్లి గ్రామానికి 50 లక్షలు, నోముల 50 లక్షలు, తిప్పాయిగూడ 25 లక్షలు, ఎల్లమ్మతండా 25 లక్షలు, రంగాపూర్ 25 లక్షలు, లింగంపల్లి 75 లక్షలు, బండలేమూరు 25 లక్షలు, జాపాల 50 లక్షలు, కాగజ్ ఘాట్ 25 లక్షలు, ఆగాపల్లి 25 లక్షలు, దాద్ పల్లి 25 లక్షలు, చెన్నారెడ్డి గూడ 20 లక్షలు, చిత్తాపూర్ 20లక్షలు, మొత్తం 5.30 లక్షలు, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో హెచ్ఎండిఏ నిధుల నుండి మంజూరైనట్లు తెలిపారు. త్వరలో మంచాల మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడానికి మరిన్నినిధులు రాబోతున్నాయని అన్నారు. మంచాల మండల అభివృద్ధికి కంకణబద్దులై అధిక నిధులు కేటాయించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మండల ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# పేదవారి సొంతింటి కల నెరవేరుతుంది....

## నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**విజేత, తరిగొప్పుల :** ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందనీ జనగామ నియోజక వర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జగ్గయ్య పేట, ఎన్య నాయక్ తండాలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళను కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నరసింహారెడ్డి తో కలసి ఆయన గురువారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వదలబోయిన యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు పండుగ కనకయ్య మంద చంద్రయ్య పింగిలి ఇంద్రారెడ్డి అర్జున పోషిరెడ్డి, అర్జుల సుధాకర్ రెడ్డి, కలవ రాజు, దామెర లూకా, శెట్టి సదయ్య, గోరంతల వీరన్న, బృంగి శివకుమార్, కొంద్ర కుమార్ ,తరాల సమ్మయ్య , కత్తుల సాయి రెడ్డి, పలుచని రమేష్, రాజేష్, మహమ్మద్ యాకూబ్ పాషా, మాదాసు బిక్షపతి, సిరిగిరి దాసు, మహేందర్ ఎడ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం -- లారీ ఢీకొని ఇద్దరు మృతి







**విజేత, సత్తుపల్లి :** జామకాయలు కొనుగోలు చేసి మోపెడ్‌లపై వస్తుండగా విషాదం ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం పరిధిలోని నారాయణ పురం గ్రామ సమీపంలో గురువారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద లారీ ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, జామకాయలు కొనుగోలు చేసి రెండు మోపెడ్‌లపై ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. అదే సమయంలో సత్తుపల్లి నుంచి కిష్టాపురం వైపు వెళ్తున్న లారీ వేగంగా వచ్చి మోపెడ్‌లను ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావం తీవ్రంగా ఉండటంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతులను పానెం సులోమాన్ (60), సాలి నాగేశ్వరరావు (55)గా పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం కారణంగా కొంతసేపు ఆ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామస్థులు కూడా ఈ ఘటనతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

# కల్లూరు మున్సిపాలిటీలో ఇనుప ఛానల్ మాయం...!



**విజేత, సత్తుపల్లి :** కల్లూరు: కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో ఉంచిన డోజర్ బ్లేడ్‌కు ఉపయోగించే భారీ ఇనుప ఛానల్ మాయం కావడం కలకలం రేపుతోంది. సాధారణంగా ముగ్గురు లేదా నలుగురు కలిసి ఎత్తాల్సినంత బరువున్న ఈ ఇనుప ఛానల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలోనే విలువైన సామగ్రి ఇలా మాయం కావడం స్థానికుల్లో ఆశ్చర్యం కలిగిస్తోంది. భద్రతా ఏర్పాట్లు ఉన్నప్పటికీ ఈ ఘటన ఎలా జరిగిందనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపాలిటీ ఆస్తుల సంరక్షణలో నిర్లక్ష్యం ఉందా అనే కోణంలో కూడా చర్చ జరుగుతోంది. ఈ ఘటనపై మున్సిపల్ అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఇనుప ఛానల్ ఎప్పుడు, ఎలా మాయం అయింది? ఎవరు తీసుకెళ్లారు? అనే విషయాలపై విచారణ కొనసాగుతోంది. అవసరమైతే సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మున్సిపాలిటీ ఆస్తుల భద్రతపై మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలి

## కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. అరవింద కుమార్





**విజేత. నల్లజర్ల. :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం ప్రకాష్ రావు పాలెం వైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి)" పై ప్రత్యేక వర్క్‌షాప్ ను హోవర్ ఇనుఫో టెక్ సిఇఒ కె.ప్రదీప్ నిర్వహించారు. ఇసిఇ విభాగం ఆధ్వర్యంలో జరిగిన వర్కుషాప్ లో ఐఓటి ప్రాముఖ్యత, పరిధి, వినియోగాలు, భవిష్యత్ అవకాశాలపై ఆయన విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన సెన్సర్లు, మైక్రోకంట్రోలర్లు, ఐఓటి ఆధారిత పరికరాలపై ప్రాక్టికల్ డెమో ఇచ్చి విద్యార్థులతో పలు ప్రాజెక్టులకు దిశానిర్దేశం చేశారు. తొలుత జరిగిన ప్రారంభ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అరవిందకుమార్ మాట్లాడుతూ ఇటువంటి సాంకేతిక వర్క్‌షాప్‌లు విద్యార్థులకు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకునే అవకాశం కల్పిస్తాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టి నిర్వహించి విద్యార్థుల్లో నిగూఢమైన సృజనాత్మకతలను వెలికితీసి ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తామని అన్నారు. కార్యక్రమంలో పలు విభాగాల హెచ్‌ఒడిలు, ఇసిఇ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## జిల్లా ప్రధాన కార్యదర్శి సాదం రమేష్



**విజేత,తరిగొప్పుల :** గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదం రమేష్ పిలుపునిచ్చారు.గొర్రెల మేకల పెంపకందారుల సంఘం(+వీూా) మండల గౌరవ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో మహాసభ కరపత్రాలు పంపిణీ చేశారు.అనంతరం సాదం రమేష్ మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకందారులకు భారీ బడ్జెట్ కేటాయించి గొల్లకూరుమలను ఆర్థికంగా ఆదుకోవాలి గత ప్రభుత్వం గొల్ల కురుమల అందరికీ గొర్రెల పంపిణీ చేస్తామని ప్రకటించి కొంతమందికి ఇచ్చి మరికొంతమందితో డీడీలు కట్టించుకుని గొర్రెలు పంపిణీ చేయకుండా మోసం చేసింది ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీకి బదులుగా రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్లు ప్రకటించింది అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు గొర్రెల పంపిణీ చేయలేదన్నారు. నగదు బదిలీ ఇవ్వలేదు పైగా గతంలో అప్పులు చేసి డీడీలు కట్టిన వారికి వారి డబ్బులు వారికి తిరిగి వాపసు చేసి గొల్ల కురుమలకు తీరని అన్యాయం చేశారని మన సంఘం పోరాట ఫలితంగా గొర్రెల మేకలకు సాధించుకున్న నట్టల మందులు గత ప్రభుత్వాలు సంవత్సరానికి మూడుసార్లు అందించేవి ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు ఒక్కసారి మాత్రమే నట్టల మందు జీవాలకు పోసి చేతులు దులుపుకున్నటువంటి పరిస్థితి ఉన్నది. మూగజీవాలకు వస్తున్న ఈతర రోగాలకు కూడా పశు వైద్యశాలలో సరైన మందులు అందుబాటులో ఉండడం లేదు జిల్లాలో పశు వైద్యశాలలో ఖాళీ పోస్టులు పూర్తి చేయలేదు జిల్లా వ్యాప్తంగా కుక్కల దాడులు రకరకాల ప్రమాదాలతో వందలాది గొర్రెలు చనిపోతున్నాయి ప్రభుత్వం వాటికి ఇన్సూరెన్స్ కల్పించడం లేదు ప్రమాదవ వైశ్యాత్ మరణించిన గొర్రెల కాపరులకు 10 లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలకు గొల్ల కురుమల పట్ల వృత్తిదారుల సంక్షేమం పట్ల వీటికి ఒక స్పష్టమైన విధానం లేదు గ్రామాలలో గొర్రెల పెంపకదారుల సహకార సంఘాల పదవీకాలంలో ముగిసి ఏళ్లు గడుస్తున్న ఎన్నికలు జరపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు జిల్లా వ్యాప్తంగా గొర్ల కాపర్లు రాత్రి నిద్రిస్తున్న సమయంలో దుండగులు వచ్చి గొర్ల కాపరులపై దాడి చేసి గొర్రెలను ఎత్తుకెళుతున్న గొర్రెల కాపరులకు రక్షణ చట్టం తీసుకరావాలి ముంథా తుపాన్ లో అనేక గొర్రెలు చనిపోయాయి ఇప్పటి వరకు నష్టపరిహారం ఇచ్చిన పరిస్థితి లేదు ఈ మహాసభలో గొల్ల కురుమ వృత్తిదారులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నాం ఈ మహాసభకు అధిక సంఖ్యలో రాగలరని మనవి ఈ కార్యక్రమంలో సుంకరి మల్లికార్జున, సుంకరి సమ్మయ్య, కర్రె కొమురయ్య, జల్తారీ బాలయ్య, తెలజూరి రాజు, పాల్గొన్నారు.

# పటాన్చెరులో అంబరాన్ని అంటిన మహిళా దినోత్సవ సంబరాలు

పటాన్చెరుకు తరలి వచ్చిన మహిళలోకం

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.. ఆలోచింపచేసిన ఉపన్యాసాలు..

మార్పు ఇంటి నుండి మొదలు కావాలి

ప్రతి మహిళా ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించాలి..

ప్రత్యేక క్యాంపుల ద్వారా హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీ

మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్చెరు విజేత :** పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో గురువారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. నియోజకవర్గ పరిధిలోని మహిళా ప్రజా ప్రతినిధులు, వేలాదిమంది మహిళలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ అంశాలపై ప్రముఖులచే ఉపన్యాసాలు, బహుమతుల పంపిణీ కార్యక్రమాలు అందరిని ఉత్సాహపరిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఒక కుటుంబంలో మహిళా విద్యావంతురాలు అయితే ఒక తరం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు. సర్వైకల్ క్యాన్సర్ విముక్తి కోసం ప్రభుత్వం అందిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్ ను బాలికలతో మొదలు మహిళలందరూ వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైన పక్షంలో పటాన్చెరు నియోజకవర్గంలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతి మహిళకు వ్యాక్సిన్ అందిస్తామని హామీ ఇచ్చారు. గత 25 సంవత్సరాలుగా పటాన్చెరు కేంద్రంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆడ కూతురు ఉన్నత చదువులు చదువుకోవాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరు పట్టణంలో కేజీ నుండి పీజీ వరకు ఆధునిక వసతులతో ప్రభుత్వ విద్యాసంస్థలు నెలకొల్పడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు. జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు వంటిల్లు నుండి అంతరిక్షం వరకు తమ సత్తా చాటుతున్న నేటికీ గృహ హింసకు గురి కావడం బాధాకరమన్నారు. మహిళల పట్ల మార్పు తమ గృహాల నుండే మొదలు కావాలని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహిళల ఆర్థిక సమృద్ధికి పెద్దపీట వేస్తూ వేల కోట్ల రూపాయలు కేటాయించారని గుర్తు చేశారు. ప్రముఖ వైద్యులు, ఎమ్మెల్యే జిఎంఆర్ కోడలు గూడెం కిరణ్మయి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా విజయం వెనుక ఎందరో మహిళల త్యాగం నెలకొని ఉందని తెలిపారు. మహిళ ఆర్థిక అభ్యున్నతి, ఉన్నత అవకాశాలు పొందాలంటే సంపూర్ణ సహకారం అందించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుటుంబానికి వెన్నెముకగా నిలిచే మహిళ తన ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం విధిగా ఆరోగ్య చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పకుండా వేయించుకోవాలని కోరారు. అవసరమైన పక్షంలో జిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు మహిళల పట్ల ఏ విధంగా ప్రవర్తించాలో బాల్యం నుండే అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం డాక్టర్ కవితా రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఆర్తి, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి లు ప్రసంగించారు. మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రోస్టర్ లోపాలు సరిచేసి ఎస్సీ వర్గీకరణ చట్టం రూపొందించాలి: నాగరాజు మాదిగ

## పిటిషనర్ చిలువూరి నాగరాజు మాదిగ డిమాండ్





**విజేత మంగళగిరి :** సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా రోస్టర్ విధానంలో ఉన్న లోపాలను సరిచేసి అన్ని ఉపకులాలకు న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని ప్రభుత్వం రూపొందించాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్, హైకోర్టు న్యాయవాది చిలువూరి నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. గురువారం మంగళగిరి పట్టణంలోని ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో నాగరాజు మాదిగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన వర్గీకరణ చట్టంలో గ్రూపుల విభజనలో జనాభా నిష్పత్తి, రోస్టర్ విధానంలో లోపాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ లోపాలను సరిచేయాలని కోరుతూ హైకోర్టులో పిల్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు అడ్వకేట్ నర్రా శ్రీనివాసరావు పిటిషనర్ చిలుకూరి నాగరాజు మాదిగ తరపున దాఖలు చేయగా, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బెంచ్ ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణకు స్వీకరించింది.గ్రూపుల విభజనలో జనాభా నిష్పత్తి పాటించలేదని, ఉపకులాల కేటాయింపులో అసమానతలు ఉన్నాయని పిటిషనర్ పేర్కొన్నారు. రోస్టర్ విధానం సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉండి ఎస్సీల్లో అభివృద్ధి చెందిన మాల సామాజిక వర్గానికి లాభం చేకూరేలా ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం లోపాలను సరిచేసి అన్ని ఉపకులాలకు న్యాయం జరిగే విధంగా చట్టాన్ని రూపొందించాలని నాగరాజు మాదిగ కోరారు.ఈ కార్యక్రమంలో ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, మానికొండ శ్రీధర్ మాదిగ, ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ, ఉన్నం ధర్మారావు మాదిగ, కొమరాల శ్రీనివాసరావు మాదిగ, పులి దాస్ మాదిగ, కట్టేపోగు బాబురావు మాదిగ, ఈపూరి అదం మాదిగ, కోడూరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేయడమే మా లక్ష్యం



బొలిశెట్టి రాజేష్



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ప్రజలకు చేయగలిగినంత మేలు చేయడమే తమ లక్ష్యమని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను,లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తన తండ్రి,శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ నిరంతరం ప్రజలకు ఏ విధంగా మేలు చేయాలి అనే విషయం గురించి ఆలోచిస్తూ ఉంటారని అన్నారు.ఆయన లక్ష్యసాధనలో మేమంతా ఆయన వెంట నడుస్తున్నామని తెలిపారు. ఏ పార్టీకి చెందిన వారు వచ్చినా వారి సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఆయన పనిచేస్తారని అన్నారు. వివిధ రకాల వ్యాధులతో బాధ పడుతూ వైద్య సహాయం కోసం వచ్చేవారికి అండగా నిలబడాలనే ఎమ్మెల్యే ఆలోచనకు పూర్తి సహకారం అందిస్తున్న కూటమి నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. వారికి ఎవరికి వారు తమ సొంత కాళ్లపై నిలబడి సంపాదించుకోవాలని, సంపాదనలో కొంత ప్రజల కోసం ఇవ్వాలనేది ఎమ్మెల్యే సిద్ధాంతమని,తాము అదే మార్గం అనుసరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం సహాయనిధి రూ.16,34,579 లు విలువైన చెక్కులను 42 మందికి అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో మొత్తం సీఎం సహాయ నిధి నుంచి 798 మంది లబ్ధిదారులకు రూ 5,24,95,679 లు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, అడపా ప్రసాద్, పసల కొండ, మద్దాల మణికుమార్, వాడపల్లి సుబ్బరాజు, కసిరెడ్డి మధులత, కొనగల హరినాథ్, దేతిన గిరి, చాపల రమేష్, గుండుమోగుల సురేష్, పసుమర్తి రామ లక్ష్మణ్, పసల శ్రీకృష్ణ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సత్ప్రవర్తనే ఇస్లాం సందేశం



ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** మనుషులందరూ సత్ప్రవర్తనతో జీవించాలని ఇస్లాం బోధిస్తుందని ఈ సందే శాన్ని అందరూ అనుసరించాల ని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక పాతూరు పెద్ద మసీదులో లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షల ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్య సంరక్షణ, ఆధ్యాత్మిక చింతన, ధార్మిక ప్రవర్తన వంటి ఉన్నత మానవీయ లక్షణాలు అలవడతాయని అన్నారు.ఏ మతమైనా మానవత్వం తో వ్యవహరించటం ముఖ్యమని అన్నారు.కుల,మతాలకు అతీతంగా ప్రజలకు సేవచేయటమే తన లక్ష్యమని అన్నారు. ఇటీవల తాడేపల్లిగూడెంలో నిర్వహించిన ఇస్లాం ధార్మిక సభ విజయవంతమయ్యేం దుకు అన్నివిధాలుగా సహకరించా మని తెలిపారు.ఆ సభ నిర్వహించిన ఎన్ కె మైదానం లోనే క్రైస్తవ మత సభలు కూడా జరుగుతాయని అన్నారు. తాడేపల్లిగూడెం లో మత సామరస్యానికి ఇది ప్రతీకగా ఆయన అభివర్ణించా రు. ముస్లింల షాదీ ఖానాకు పురపాలక సంఘం పన్ను మినహాయింపు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ప్రతిఒక్కరు తమ పిల్లలను బాగా చదివించాలని, చదువే అభివృద్ధికి మార్గమని అన్నారు.తాడేపల్లిగూడెం లో మదరసా (ఉర్దూ పాఠశాల)ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ వంటి పండుగలను అన్ని మతాలకు చెందిన ప్రజలు అందరూ కలిసి నిర్వహిస్తే బాగుంటుందనేది తన అభిలాష అని అన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ ఈతకోట తాతాజీ, షేక్ బాజీ, షేక్ నబి, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు, చేపల రమేష్, మద్దాల మణికుమార్, వాడపల్లి సుబ్బరాజు,దేతిన గిరిధర్, పసుమర్తి రామ లక్ష్మణ్, పసల కొండ, పట్నాల రాంపండు, పాతూరి రాంప్రసాద్ చౌదరి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్రే మూడు రోజులేనా... మిగిలిన రోజులు ఎక్కడ...?




**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉండడంతో వారంలో మూడు రోజులు మాత్రమే ఎక్స్ రే అందుబాటులో ఉండడంవల్ల మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మిగిలిన రోజులు ప్రజలు ఎక్స్ రే సిబ్బంది అందుబాటులో లేక ఇబ్బందులకు గురవుతున్నారు. మిగిలిన రోజులు ఎక్స్ రే కొరకు ఇతర ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిత్యం ఎక్స్ రే కోసం ఆసుపత్రికి వస్తున్న రోగులు నిరాశతో వెనుతిరుగుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతిరోజు ఎక్స్ రే సిబ్బంది ప్రతిరోజు అందుబాటులో ఉండాలని ప్రజలు ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు 630 మంది విద్యార్థులు గైర్హాజరు

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రసాయనశాస్త్రం,వాణిజ్య శాస్త్రం, ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరగగా 96.8 శాతం విద్యార్థులు హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. జిల్లాలో మొత్తం 19525మంది విద్యార్థులకు గాను18895 మంది హాజరయ్యారని, 630 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని అన్నారు. జనరల్ లో మొత్తం 16858 మంది విద్యార్థులకు గాను 16393 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్ లో 2667మంది విద్యార్థులకు గాను 2502మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. జిల్లాలో మొత్తం 58 పరీక్షా కేంద్రాలకు గాను 56పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు డిఐఈవో తెలిపారు. 8 పరీక్ష కేంద్రాలు డిఐఈవో,పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 15, హై పవర్ కమిటీ 7, సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లు మొత్తం 26 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షించారన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ



**విజేత,చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో రాబోయే పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి ఊరడి రాంప్రసాద్ ఆకాంక్షించారు. చేవెళ్ల మున్సిపల్ ఊరెళ్ళ వార్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం అవసరమైన ప్యాడ్లు, పెన్నులు, స్టేషనరీ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ.ఈనెల 14వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలను ధైర్యంగా రాసి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఉత్తేజపరిచారు. ఈ సహకారం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇలియాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ అక్బర్, కృష్ణ, ప్రకాశ్ రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క హిందువు సనాతన హిందు ధర్మాన్ని కాపాడాలి

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** హిందూ ధర్మం కాపాడడం కోసం హిందూ సైన్యమంతా ఏకమై మన సనాతన హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్క హిందువుపై ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. హిందువులు వారి వారి ఇష్టానుసారంగా వివిధ పార్టీలలో ఉన్నప్పటికీ వారి అంతిమ లక్ష్యం మాత్రం హిందూ ధర్మాన్ని కాపాడాల్సిందిగా ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వినాయక్ నగర్ లోని హనుమాన్ జంక్షన్ లో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఒకప్పుడు నిజామాబాద్ లోని వినాయక్ నగర్ లో ప్రత్యేకంగా ఏర్పడిన ఈ హనుమాన్ ఆలయం వల్ల ఈ ప్రాంతం హనుమాన్ జంక్షన్ గా పిలువబడుతుందని, అది ఈ ఆలయానికి ఉన్న గొప్పతనమని పేర్కొన్నారు. ఈ ఆలయ నిర్మాణంలో భాగంగా ఇక్కడి ప్రాంత వాసులు ముందుకు వచ్చి ఒక్కొక్కరి వద్ద చందాలు జమ చేసి 54?ఫీట్ల భారీ హనుమాన్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారని??ఇది జిల్లాకే గర్వ కారణమని కొనియాడారు. నిజామాబాద్ లోని ప్రముఖ ఆలయాలలో ఈ ఆలయం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. అఖిలభారత హనుమాన్ దీక్ష పీఠాధిపతులు దుర్గాప్రసాద్ స్వామిజీ మంగళ శాసనములతో హనుమాన్ దీక్ష స్వాములకు ప్రతినిత్యం బిక్ష (అన్నదాన ప్రసాదం) చేయబడుతుందన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమని, ఎమ్మెల్యే భక్తులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు.ం

# జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి

## చీఫ్ సెక్రటరీకి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ వినతి



**విజేత చేవెళ్ల :** జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఆరోగ్య హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీజేడబ్ల్యూఎఫ్ ), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ( హెచ్ యు జె జె ) ప్రతినిధులు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె . రామకృష్ణ రావ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్య భద్రత కల్పించే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని వారు కోరారు. జర్నలిస్టులు సమాజానికి సేవలందిస్తున్న నేపథ్యంలో వారికి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని ప్రతినిధులు వివరించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో టీజేడబ్ల్యూఎఫ్ యాక్టింగ్ ప్రెసిడెంట్ పి. రాంచందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు బి. రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శులు బి. జగదీశ్వర్, గంద్ర నవీన్, బి. దామోదర్ పాల్గొన్నారు. అలాగే హెచ్ యు జె జె అధ్యక్షుడు బి. అరుణ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు క్రాంతి తదితరులు హాజరయ్యారు.

# గోవింద్ పేట్ పీ.హెచ్.సీ ని తనిఖీ చేసిన కలెక్టర్





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ లో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును గమనించారు. అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వైద్యులు, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. వివిధ వార్డులను సందర్శించి రోగులకు కల్పిస్తున్న సదుపాయాలను గమనించారు. బ్లడ్ శాంపిల్స్ సేకరిస్తూ, మధుమేహం, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణ, వాటి బారిన పడిన వారికి అందిస్తున్న చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. కాగా, పీ.హెచ్.సీలో గురువారం రోజున ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న కలెక్టర్, ఆయా విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు శిబిరానికి హాజరయ్యారా అని ఆరా తీశారు. ఈ తరహా ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ముందస్తుగానే సమాచారం చేరవేయాలని సూచించారు. ఆర్థోపెడిక్, గైనిక్, డెంటిస్ట్, జనరల్ ఫిజీషియన్ తదితర విభాగాల ద్వారా ప్రత్యేక శిబిరంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కస్తుర్బాగాంధీ, జ్యోతిబాపూలె విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలలో కూడా క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ తదితరులు ఉన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్

## మైనర్ బాలికతో కిచెన్ లో పనులు చేయిస్తుండడం పట్ల ఆగ్రహం

## కళాశాల ప్రిన్సిపాల్ కు షోకాజ్ నోటీసు జారీ

## సదరు బాలికను పాఠశాలలో చేర్పించాలని అధికారులకు ఆదేశం





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్ లను సందర్శించి నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. విద్యార్థినుల కోసం వండిన అన్నం, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. కిచెన్ శుభ్రంగా ఉంచుకోవాలని, లేని పక్షంలో ఈగలు, దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. కాగా, కిచెన్ లో మైనర్ బాలిక (16) పనులు చేస్తుండడాన్ని గమనించిన కలెక్టర్, ఆమె గురించి వాకబు చేశారు. తన పెద్దమ్మతో కలిసి గత కొన్ని రోజులుగా కిచెన్ లో వంట పనులలో సహాయం చేస్తున్నానని సదరు బాలిక కలెక్టర్ కు తెలిపారు. దీంతో కలెక్టర్ కళాశాల నిర్వాహకుల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువుకునే వయస్సు కలిగిన మైనర్ బాలికతో ప్రభుత్వ విద్యా సంస్థలో ఎలా పనులు చేయిస్తున్నారని నిలదీశారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి, కళాశాల ప్రిన్సిపాల్ సయ్యదా జైనబ్ కు షోకాజ్ మెమో జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చక్కగా చదువుకోవాలని, ప్రభుత్వ పరంగా అన్ని వసతులు కల్పిస్తామని బాలికకు కలెక్టర్ భరోసా కల్పించారు. బాలికను సమీపంలోని పాఠశాలలో చేర్పించి, ఉచిత విద్య, వసతి అమలయ్యేలా చూడాలని సీ.డీ.పీ.ఓ, ఎం.ఈ.ఓలను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ డిగ్రీ విద్యార్థినులకు కొద్దిసేపు వివిధ అంశాలపై బోధన చేశారు. చక్కగా చదువుకుని ఉన్నత విద్యను పూర్తి చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఈ దశలో చదువును ఆపకూడదని మార్గనిర్దేశం చేశారు.

# అగ్నిమాపక భద్రతపై అవగాహన





**విజేత చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన శివారులో ఉన్న సంస్కృతి స్కూల్లో విద్యార్థులు, సిబ్బందికి అగ్నిమాపక భద్రతపై అవగాహన కల్పించేందుకు ఫైర్ సేఫ్టీ అవేర్నెస్ డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటిని ఎలా నివారించాలి అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలకు కారణమయ్యే సాధారణ అంశాలు, వాటిని నివారించేందుకు పాటించాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో అగ్ని ఎలా అదుపులోకి తేవాలి, ఫైర్ సేఫ్టీ పరికరాలను ఎలా వినియోగించాలి అనే విషయాలపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. దీంతో విద్యార్థులు భద్రతా చర్యల ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి, కానిస్టేబుళ్లు ప్రశాంత్, గోపాల్, నరసింహ, శివకుమార్ నిర్వహించి విద్యార్థులకు ఉపయోగకరమైన భద్రతా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఏ. శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రేహానా పాల్గొన్నారు.

# శ్రీ భద్రాచల రామయ్య

## కోటి గోటి తలబ్రాల శోభయాత్ర





**విజేత, గణపురం :** గణపురం మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో శ్రీ రామదాసు సేవ సమితి, శ్రీ రామదాసు భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ భద్రాచల సీతారాములా కల్యాణం కోటి గోటి తలంబ్రాల శోభయాత్ర అంగరంగ వైభావంగా శోభయమానంగా సాగిందనిశ్రీ రామదాసు సేవ సమితి ఉమ్మడి జిల్లా బాధ్యులుఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమం అధికారులు, అనధికారులు, పాలక వర్గ సభ్యులు, ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు ,మహిళల మధ్యలో కన్నుల పండుగగా మహిళల కోలాటల సందడితో రామ నామ స్మరణతో గ్రామ పుర విధులలో కుటుంబ సమేతంగా శోభయాత్ర కొనసాగుతుండగా మహిళలు శోభాయాత్రకు మంగళ హరతులతో నీళ్లు ఆరగిస్తూ పూలు పండ్లతో స్వాగతం పలకడం భక్తి పారవశ్యంతో భక్తులు మొక్కలు చెల్లించడం జరిగిందని గత కొన్ని సంవత్సరాలనుండి ఈ గోటి తలంబ్రాల కార్యక్రమం జరుగుతుందని అన్నారు.భూపాలపల్లి జిల్లా తో పాటు హన్మకొండ, ములుగు జిల్లా లో ఈ గోటి తలంబ్రాల కార్యక్రమం నిర్వహించడం ఆ సీతారాములా ఆశీస్సులతో నిర్వీరంగా సాగడం పూర్వజన్మ సుకృతగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూజారి రాజేందర్, ఆలయ కమిటీ అధ్యక్షులు బాపని సాంబయ్య, సేవ సమితి అధ్యక్షులు బెనికి రాజేందర్, భజన మండలి అధ్యక్షులు ఆకుల దామోదర్,ఉపాధ్యక్షులు దూలం శంకర్, పనికేలా శివకృష్ణ, వార్డు సభ్యులు ఆరెందల లలిత, శంకరయ్య, గంపల కల్పన కుమార్ మహిళా సమితి అధ్యక్షులు పనికేల వసంత, ఉపాధ్యక్షులు స్వర్ణలత, మంతుర్తి భద్రయ్య, ఆకుల రాజు, తెలు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకోల్ గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ రవి మాదిగను సన్మానించిన చిక్కిరి శ్రీకాంత్

## (టిఎస్ఎస్ఓ) తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్









**విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ,మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో.. తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... ఒక దళిత జాతిలో పుట్టిన బిడ్డ ఎమ్మార్పీఎస్ ఎజెండగా పెట్టుకొని ప్రతి దళిత బిడ్డలకు ఎక్కడ అన్యాయం జరుగుతుంది అంటే అక్కడికి వెళ్లి పోరాటం చేసి న్యాయం చేసే విధంగా పోరాడిన వ్యక్తి బక్కని రవి మాదిగ, మరోవైపు తన తల్లి 25 సంవత్సరాలు గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గా పనిచేస్తూ విధులు నిర్వహించడం జరిగింది . నేడు అదే గ్రామానికి గ్రామ సర్పంచిగా గెలుపొంది ఆదర్శంగా నిలిచింది తన సొంత గ్రామానికి వెళ్లి గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ రవి మాదిగ కు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజల పక్షాన ఉన్నందువల్లనే ఈ యొక్క గెలుపు అని దళిత బిడ్డలు అన్ని రంగాలలో ముందుండాలని మండల కేంద్రంలోని ఎక్కడ ఎలాంటి సమస్యలున్నా వీధిలైట్ల సమస్య డ్రైనేజ్ లాంటి సమస్యలు ఉన్నాయని తెలిసిన వెంటనే వెళ్లి అక్కడ కార్యక్రమంలో పాల్గొని ఆదర్శంగా నిలుస్తున్నటువంటి సర్పంచ్ లక్ష్మమ్మ రవి మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు,

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్పంచ్ లకు, కౌన్సిలర్లకు, చైర్మన్ లకు అవగాహన సదస్సు




**విజేత బిచ్కుంద :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై జిల్లా సర్పంచ్ లకు, కౌన్సిలర్లకు, మున్సిపల్ చైర్మన్ లకు కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గ్రామాలలో పకడ్బందీగా అమలు చేయాలని పేర్కొన్నారు. గ్రామ, పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని లక్ష్యంతోనే ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతి ఒక్కరు కష్టపడి 99 రోజుల ప్రణాళికలో భాగంగా అన్ని రంగాల అభివృద్ధిలో గ్రామాలను ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద మున్సిపల్ చైర్మన్ సీమ షెట్కార్, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ తండా--2 డంపింగ్ యార్డ్‌లో స్టాండర్డ్ గ్లాస్ కంపెనీ చెత్త.. మండిపడుతున్న తండా ప్రజలు








## డంపింగ్ యార్డ్‌లో పారిశ్రామిక చెత్త.. ఆరోగ్యంపై భయం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

## చెత్తలో బయటపడ్డ కంపెనీ డాక్యుమెంట్లు.. స్టాండర్డ్ గ్లాస్‌పై అనుమానాలు

**విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ సర్కిల్‌లో మరోసారి కాలుష్య సమస్య తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దుండిగల్ తండా--2 వద్ద ఉన్న డంపింగ్ యార్డ్‌లో భారీగా పారిశ్రామిక చెత్తను పడేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా స్టాండర్డ్ గ్లాస్ కంపెనీకి చెందిన వ్యర్థాలు ఇక్కడ పడేస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.స్టాండర్డ్ గ్లాస్ కంపెనీ నిర్వాహకులే చెత్తను ట్రాక్టర్ ద్వారా తీసుకువచ్చి డంపింగ్ యార్డ్‌లో పడేస్తున్నారని మండిపడుతున్నారు. ప్లాస్టిక్, పేపర్, పారిశ్రామిక వ్యర్థాలు, రసాయన పదార్థాలు వంటి చెత్తను నిర్బంధం లేకుండా పడేయడం వల్ల పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపిస్తూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చెత్తను కాల్చడం వల్ల గాలిలో కాలుష్యం పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా పాల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (గ్రాజదీ) అధికారులు మరియు దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.డంపింగ్ యార్డ్ వద్ద పడేసిన చెత్తలో కంపెనీకి చెందిన డాక్యుమెంట్లు కూడా బయటపడటం స్థానికుల అనుమానాలకు చేకూరుస్తోంది. చెత్తలో లభించిన పత్రాల ప్రకారం స్టాండర్డ్ గ్లాస్ కంపెనీకి సంబంధించిన మెటీరియల్ ఇక్కడ పడేసినట్టు కనిపిస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు.ఈ పరిస్థితిపై తండా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్‌లో పడేసిన పారిశ్రామిక చెత్తను తొలగించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# ఆదాయ మార్గాలను పెంచుకొని గ్రామాలను పట్టణాలను అభివృద్ధి చేయాలి



భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు







**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఆదాయ మార్గాలను పెంచుకుని గ్రామాలను, పట్టణాలను అభివృద్ధి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో సర్పంచులు, కౌన్సిలర్లుకు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విరిగిన వంగిన విద్యుత్తు పోల్స్, విద్యుత్తు వైర్లు, ఇండ్లపై నుండి వెళు_న్న 11 కెవి విద్యుత్తు వైర్లు గుర్తించి వాటిని తొలగించాలని తెలిపారు. విరిగిన పోల్స్ స్థానంలో నూతన పోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. 99 రోజుల ప్రణాళికలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పంచాయతిలు, మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా తయారు చేయాలని తెలిపారు. వ్యర్థాలు తొలగించాలని, మురుగు కాల్వలు పరిశుభ్రం చేయాలని తెలిపారు. ప్రజలను ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని, శిక్షణ ద్వారా ఆచరణలో అమలు చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణంలో కోతులు, కుక్కల బెడద నివారణకు స్థానిక వనరులు ద్వారా ఆదాయం సమకూర్చుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, 14 నిండి 15 సంవత్సరాలు మధ్య వయస్సున్న బాలికలు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా హెచ్ పివి వాక్సిన్ వేయించాలని తెలిపారు. జిల్లాలోని 2425 మంది బాలికలను గుర్తించామని వారందరు తప్పకుండా వాక్సిన్ తీసుకునే విధంగా అవగహన కల్పించాలని తెలిపారు. అలాగే మహిళా సంఘాలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ" మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మార్చి 6 నుండి జూన్ 12వ తేదీ వరకు శాఖల వారిగా చేపట్టాల్సిన కార్యక్రమాల షెడ్యూల్ వివరించారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి జాబితా తయారు చేసి ప్రజలకు తెలియ చేయాలని తెలిపారు. ఈ నెల 3వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.గ్రామాలు, పట్టణంలో సర్పంచు లు, చైర్మన్లు ఈ కార్యక్రమాన్ని ఒక మూవ్ మెంట్ లాగా చేసి పరిశుభ్ర గ్రామాలు, పట్టణాలుగా తయారు చేయాలని స్పష్టం చేశారు. అన్ని గ్రామాల సర్పంచు లకు, మున్సిపల్ చైర్మన్ కు 99 రోజుల కార్యక్రమం షెడ్యూల్ ఇచ్చామని తుచ తప్పక పాటించాలని తెలిపారు. అనంతరం పంచాయతి, మున్సిపల్, వైద్య, పోలీస్, రవాణా, సంక్షేమ శాఖల అధికారులు, వ్యవసాయ, ఎక్సైజ్, విద్యా, యువజన సర్వీసులు క్రీడల శాఖ, అటవీ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, ఎఎస్పీ నరేష్ కుమార్ మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్అన్ని శాఖల జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో పల్లెల్లో ప్రగతి పరుగులు







## చింతపల్లి మండలానికి 36 మహిళా సమాఖ్య సంఘ భవనాలు

## దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

**విజేత, దేవరకొండ :** చింతపల్లి మండలంలోని దేన్య తండా, బోత్య తండా, బాలాజీ తండా, చింతపల్లి, ధైర్యపురి తండాలో ఎన్.ఆర్.ఈ జిఎస్ నిధులతో 10.00 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి గ్రామం నుండి మల్లపురాజుపల్లి వరకు 4కోట్ల 75లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది అనంతరం గొడ్డటి మల్లమ్మ రాములు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి, ఇంటి యాజమానికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.చింతపల్లి మండలంలోని బాలాజీ తండా, చింతపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది చింతపల్లి మండల పరిధిలోని శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాత దేవాలయాన్ని దర్శించుకోవడం జరిగింది కుర్మేడ్ గ్రామ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ గణపతి, సురమంబ, కంటమహేశ్వర, రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాలలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి, మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా మరింత బలపడాలని ఆయన అన్నారు గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ఈ భవనం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రాకపోకలు కల్పించేందుకు బీటి రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.పేదోడి గుండెల్లో సంతోషం నింపుతాం ఇందిరమ్మ ఆశయాలతో నడుస్తున్న ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో బ్రతకాలనే లక్ష్యంతో,రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 4.5 లక్షల ఇళ్లను నిర్మిస్తున్నాం.ఇది కేవలం ఇళ్ల నిర్మాణం కాదు పేదవాడి సొంతింటి కల సాకారం.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చెట్ల తిమ్మాయిపల్లి యుపిఎస్ స్కూల్ ఘనంగా స్వయంపాలన దినోత్సవం




**విజేత , మాసాయిపేట్ :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి యూపీఎస్ స్కూల్ లో స్వయం పాలన దినోత్సవం జరుపుకున్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. డీఈవోగా యశ్వంత్ ప్రథమ ఉపాధ్యాయులుగా బిక్షపతి తెలుగు ఉపాధ్యాయురాలు ఇందు హిందీ ఉపాధ్యాయులుగా స్వాతిక గణితం ఉపాధ్యాయురాలిగా కావ్య శ్రీ పి ఈ టి అరవింద్ ఇతర విషయాలు బోధకులు పుష్ప వ్యవహరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ మాట్లాడుతూ పిల్లల్లో నైపుణ్యాన్ని సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నం అని రాబోవు కాలంలో వివిధ హోదాల్లో ఉండే కష్టనష్టాలను ఇక్కడి నుండి అలవాటు చేయడం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు నాగరాజు శర్మ, అశోక్, బాలరాజు మరియు సుజాత వారి ప్రతిభను పర్యవేక్షించి వారికి బహుమతులు అందజేశారు.

# రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన : డాక్టర్ చీకోటి ప్రవీణ్ కుమార్





**విజేత మహేశ్వరం :** భారతీయ జనతా పార్టీ డాక్టర్ చికోటి ప్రవీణ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన శుభ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి ధన్యవాదాలు తెలియజేసిన డా.చీకోటి ప్రవీణ్ కుమార్, ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైనందుకు పార్టీకి ఎల్లప్పుడూ సేవ చేస్తే పార్టీ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ కోసం కష్టపడతానని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్, మిత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు,

# కుల, మతాలతో కొన్ని పార్టీలు ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాయి

## హిందూ, ముస్లింలు సోదరభావంతో మెలగాలి: కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి

## జల్ పల్లి డివిజన్ లో జరిగిన ఇఫ్తార్ విందులో కేఎల్ఆర్



**విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జెల్ పల్లిలో కేఎల్ఆర్ మాట్లాడుతూ...సెక్యులర్ భావాజలమే భారతదేశ ప్రజల బలమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. జల్ పల్లి డివిజన్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జహంగీర్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో కేఎల్ఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశం, రాష్ట్రంలో కొన్ని విచ్ఛిన్నకర శక్తులు, పార్టీలు కలిసి కుల, మతాలను విడదీసి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు.హిందూ, ముస్లిం భాయి.. భాయి నినాదం స్వాతంత్ర్యం నాటి నుంచి ఉందన్నారు. సోదర భావంతో కలిసి మెలిసి పండుగలను జరుపుకోవాలని లక్ష్మారెడ్డి కోరారు. ఈనెల 17న జల్ పల్లి, పహాడీషరీఫ్, షహీన్ నగర్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వనున్నట్లు కిచ్చెన్న ప్రకటించారు. అందరం సమానం... కులం, మతం వ్యక్తిగతమని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మరోసారి స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

## మూత్రపిండాల ఆరోగ్యం పై అవగాహన కల్పించిన వైద్యులు

## కిడ్నీల సంరక్షణపై అప్రమత్తంగా ఉండాలి -- డాక్టర్ నరేందర్





**విజేత ఖమ్మం ప్రతినిధి :**ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ మాట్లాడుతూ ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 12న నిర్వహిస్తారని తెలిపారు. కిడ్నీల ఆరోగ్యం మన శరీరానికి అత్యంత ముఖ్యమని, శరీరం సమతుల్యంగా పనిచేయాలంటే మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలు తమ మూత్రపిండాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా సమగ్ర ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన సూచించారు. అలాగే బీపీ, మధుమేహం వంటి వ్యాధుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, ఆర్ఎంఓ, జనరల్ మెడిసిన్ హెచ్ఓడీ డాక్టర్ ఐశ్వర్య, జనరల్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ గాయత్రి, ఆసుపత్రి అధికారులు, డయాలసిస్ మేనేజర్ క్రాంతికుమార్, డయాలసిస్ ఇంచార్జ్ రవి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీనివాస కన్వెన్షన్ హాల్ లో లిఫ్ట్ వైర్ తెగి ప్రమాదంలో గాయపడిన మీడియా ప్రతినిధులకు మెరుగైన వైద్యం అందించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కన్వెన్షన్ హాల్‌లో గురువారం లిఫ్ట్ వైర్ తెగి జరిగిన ప్రమాదంలో గాయపడిన మీడియా ప్రతినిధులు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు.ప్రమాద ఘటన గురించి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న మీడియా ప్రతినిధులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని, ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి అవసరమైన అన్ని విధాల వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పెద్ద పెద్ద భవనాలలో భద్రతా ప్రమాణాలను పరిశీలించేందుకు ఫైర్, పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సమగ్ర తనిఖీలు చేపడతామని తెలిపారు. భవనాల నాణ్యత, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా నిర్మించిన కట్టడాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పెద్ద భవనాలకు నిబంధనల మేరకు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం ఉండాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్ ఎం ఓ దివ్య, సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సకాట సీడ్స్ వారి క్యాలీఫ్లవర్ వైట్ వండర్ పై రైతులకు అవగాహన సదస్సు



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలోని శేరీపల్లి గ్రామంలో సకాట సీడ్స్ వారి క్యాలీఫ్లవర్ వైట్ వండర్ పంట పైన స్వామి వ్యవసాయ పొలంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.సకాట కంపెనీ ప్రతినిధి సంపత్ కుమార్ మాట్లాడుతూ సకాట వారి క్యాలీఫ్లవర్ వైట్ వండర్ అను రకం నాటిన తర్వాత 60 నుంచి 65 రోజులలో కోతకు వచ్చి, మంచి స్వీయ కప్పుతో తెలుపు రంగులో ఉంటుందన్నారు.రైతు స్వామి మాట్లాడుతూ,సకాట సీడ్స్ వారి క్యాలీఫ్లవర్ వైట్ వండర్ అను వెరైటీ త్వరగా కోత కు వచ్చి 1 కేజి నుండి 1.5 కేజీ బరువు తో వస్తుందన్నారు.వేసవి కాలంలో కూడా ఇది అనువైన రకం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ప్రభాకర్,రమేష్,రవి, మల్లేష్,రాంరెడ్డి చుట్టు ప్రక్కల గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దుద్దిల్ల రాజేందర్ కుమార్తె వివాహానికి హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు.. భారీగా తరలివచ్చిన నాయకులు



**విజేత :రఘునాథ్ పల్లి :** మండల కేంద్రం: మండల కేంద్రానికి చెందిన దుద్దిల్ల కళ్యాణి - రాజేందర్ దంపతుల కుమార్తె వివాహ వేడుకకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు నామాల బుచ్చయ్య, గాదె మహేందర్ రెడ్డి, కడారి చిన్న నాగేష్ తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఫోటో ఎగ్జిబిషన్

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత ,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలో జరిగిన అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాలపై ఫోటో ఎగ్జిబిషన్‌ను వీక్షించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ శీలం.శ్రీనివాసరావు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వీక్షించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను వారు పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించేలా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం పట్ల డిపిఆర్ఓ శ్రీనివాసరావు ను, ఫోటో గ్రాఫర్ రంజిత్ ను, సిబ్బంది పి శ్రీనివాస్ ను, ప్రవీణ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల టెన్త్ క్లాస్ విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ

టెన్త్ ఎగ్జామ్స్ లో ప్రతి విద్యార్థి 10/10 ర్యాంక్ సాధించాలి : ప్రిన్సిపల్ సుధాకర్

**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం గ్రామ పరిధిలో ఉన్నటువంటి ఎం జె పి రాజేంద్రనగర్, తలకొండపల్లి బాయ్స్ గురుకుల పాఠశాలలో టెన్త్ క్లాస్ విద్యార్థుల, తల్లిదండ్రుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించరు,, ఈ సమావేశంలో స్కూల్ ప్రిన్సిపల్ సుధాకర్ మాట్లాడుతూ, ఈనెల 14 నుంచి టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ లో టెన్త్ విద్యార్థులు స్కూలుకు మంచి ర్యాంకుతో మంచి గిఫ్ట్ ఇవ్వాలని, అలాగే మీరు గొప్ప గొప్ప స్థానాల్లో ఉండాలని ప్రతి విద్యార్థి ఫస్ట్ క్లాస్ లో పాస్ అయి మీ తల్లిదండ్రులు ఆశయాలను అలాగే స్కూల్ ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చాలని, టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ పై అవగాహన తెలిపారు, అలాగే విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా పిల్లలు చిన్నప్పటినుండి ఇలాంటి స్కూల్ లో చదవడం మా అదృష్టమని మా పిల్లలకు ఇంత మంచి ప్రిన్సిపాల్, స్కూల్ యజమాన్యం దొరకడం మా పిల్లలకు గొప్ప వరమని ఇలాంటి టీచర్స్ ఉంటే మా పిల్లలు మంచిర్యాంకులు తీసుకొస్తారని మాకు స్కూల్ పై నమ్మకం ఉన్నదని మా పిల్లల్ని ఇలాంటి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దునందుకు స్కూల్ యజమానానికి ప్రత్యేక ధన్యవాదాలు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు, అలాగే విద్యార్థులు తల్లిదండ్రుల పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు, ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు,

# వేసవికాలంలో రైతులకు సాగునీటి కొరత లేకుండా సమృద్ధిగా అందేలా సమన్వయంతో పని చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** వేసవి కాలంలో రైతులకు సాగునీటి కొరత లేకుండా చెరువులు, కుంటలు, లిఫ్టులు మరియు ప్రాజెక్టు కాలువలద్వారా నీరు సమృద్ధిగా అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వేసవి కాలంలో పంటలకు సాగునీటి లభ్యతపై రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ మరియు మార్కెటింగ్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు జిల్లాలో చెరువులు, కుంటలు, లిఫ్టులు మరియు ప్రాజెక్టు కాలువల ద్వారా అందుబాటులో ఉన్న నీటి పరిస్థితులను కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సాగునీటి వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ నీటి వృథా జరగకుండా



చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే రైతులకు అవసరమైన సాంకేతిక సమాచారం, సూచనలు అందించేందుకు వ్యవసాయ మరియు ఉద్యాన శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. అక్రమంగా నీటి వినియోగం జరగకుండా పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ



అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఏఎస్పీ నరేష్ కుమార్, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ మరియు మార్కెటింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో విద్యార్థులతో తల్లిదండ్రులకు పాదపూజ








విద్యార్థులు టెన్త్ క్లాసులో 10 10 ర్యాంక్ సాధించాలి

ప్రిన్సిపల్ సుధాకర్

**విజేత మహేశ్వరం :** మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో బాగంగా మహేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించ బడుతున్న మహాత్మా జ్యోతిరావు పూలె తలకొండపల్లి, రాజేంద్రనగర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సుధాకర్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఎంతో ఘనంగా ఏర్పాటు చేసారు.విద్యార్థులచే తల్లిదండ్రుల పాద పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పిల్ల క్రమశిక్షణ విషయంలో పాఠశాలలో వచ్చిన అభివృద్ధిని చూసి ఈ పాదాపూజా కార్యక్రమం మా హృదయంలో చెప్పలేనంత సంతోషం నింపారని తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ కి కృతజ్ఞతలు తెలిపారు. మాకు ఎంతో మంది ప్రిన్సిపాల్ మారిన సుధాకర్,వంటి ప్రిన్సిపాల్ రావడం మాకు ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్, మాట్లాడుతూ విద్యార్థులు అన్న పాఠశాల అన్న నాకు ఎంతో ప్రేమఅని క్రమశిక్షణతో కూడిన విద్యార్థులను తయారు చేయడమే నా ధ్యేయం అని తెలిపారు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఇద్దరు సహకారం ఉంటేనే విద్యార్థుల భవిష్యత్తు లో మంచి బాటలు వేయొచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఏటీపీ తులశిరాం, నీలా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గిన్నారు.

# వినోద రంగంలో వినూత్న మార్పులు





సరళీకృత ఆర్థిక విధానాల ఆలంబనతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం సమాచార, వినోద రంగాల రూపురేఖలను నిత్యనూతనంగా మార్చి వేస్తోంది. ఒకప్పుడు టెలివిజన్ అంటే సంపన్నులకు ఒక ప్రతిష్ఠా చిహ్నం. అందులోనూ రంగుల టీవీ మరీ కొద్దిమందికి మాత్రమే పరిమితం. 1982లో ఢిల్లీలో ఆసియా క్రీడోత్సవాలు మొదలయ్యే వరకు భారతదేశంలో రంగుల టీవీ అనేది అత్యధికులకు తెలియదు. ఆసియాడ్ క్రీడోత్సవాలు దుబారా ఖర్చు అని జనతా ప్రభుత్వం వాటి నిర్వహణ నుంచి తప్పుకోవాలని యోచిస్తున్న సమయంలోఇందిరా గాంధీ మళ్ళీ అధికారంలోకి వచ్చారు. దేశప్రతిష్ఠను ఇనుమడింపజేయడానికి ఆసియాడ్ క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆమె నిర్ణయించారు. ఇందిరా గాంధీ ఆసక్తిని ఎక్కడో దుబాయిలో ఉంటున్న మనూ (మనోహర్) ఛాబరియా అనే ప్రవాస భారతీయుడు గమనించి భారత్‌లో విదేశీ టీవీ సెట్ల బహుమతి పథకానికి శ్రీకారం చుట్టాడు. ప్రవాస భారతీయులు స్వదేశంలో ఎవరికైనా ఒక కలర్ టివి సెట్‌ను రాయితీతో కూడిన 190 శాతం కస్టమ్స్ సుంకం చెల్లించి బహుమతిగా ఇవ్వవచ్చనే ఇందిరా గాంధీ ప్రభుత్వ నిర్ణయం వెనుక మనూఛాబరియా ప్రేరణ, ప్రోత్సాహం ఉంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో సుప్రసిద్ధ జపనీస్ సంస్థ సోనీకి దుబాయిలో విక్రేతగా ఉన్న జంబో ఎలక్ట్రానిక్స్ యాజమాని మనూ ఛాబరియా. దుబాయితో పాటు మొత్తం గల్ఫ్ దేశాల నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళే ప్రతి భారతీయుడి వెంట ఒక టీవీ సెట్ పంపించిన వ్యాపారశ్రేష్ఠుడు మనూ ఛాబరియా. అంతేకాకుండా ఒక్క దుబాయి నుంచే ఏడు ప్రత్యేక కార్గో విమానాల ద్వారా కలర్ టెలివిజన్లను భారతదేశానికి పంపించగా వాటికి కస్టమ్స్ సుంకం చెల్లించడానికి జనాలు ఉదయం నుంచి రాత్రి వరకు క్యూలో నిలబడేవారు! చెన్నై, ముంబైలలో క్యూల వద్ద తొక్కిసలాట జరిగి పోలీసు లాఠీ చార్జి వరకు పరిస్థితి చేయిదాటిపోయిన సందర్భాలూ ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో మొదటిసారిగా మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తిని ప్రభుత్వం అంచనా వేసిన సందర్భం అది.

నలుపు, తెలుపు సాంకేతికత మాత్రమే తెలిసిన దూరదర్శన్, రంగుల సాంకేతికతల్లో శిక్షణ పొందడానికై తమ సిబ్బందిని విదేశాలకు పంపించింది. రంగుల టీవీలో ఆసియాడ్ క్రీడోత్సవాలను వీక్షించడం ఒక అద్భుతం. ఆ తరం వారికి ఒక అవిస్మరణీయమైన అనుభవం.పరుగుల రాణి పి.టి. ఉషాను,నాటి ప్రధాని ఇందిరా గాంధీనిరంగులలో చూడడం భారత ప్రజలకు అదేతొలిసారి. ఆసియాడ్ ప్రత్యక్ష ప్రసారం తర్వాత, హిందీ సీరియల్ హమ్ లోగ్ భారతదేశంలో ప్రథమ రంగుల ప్రసారం కాగా ఆ తర్వాత వచ్చిన రామానంద్ సాగర్ 'రామాయణ్' ఒక చరిత్రను సృష్టించి పరోక్షంగా బిజెపి బలం పుంజుకోవడానికి దోహదం చేసింది. గల్ఫ్ దేశాల నుంచి ఏరికోరి మరీ తీసుకువచ్చే కలర్ టీవీ సెట్లే ప్రధాన దిక్కుగా ఉన్న కాలం నుంచి థియేటర్‌కు వెళ్ళకుండానే చేతిలోని మొబైల్ ఫోన్‌పై సినిమాలు వీక్షించే నేటికాలం వరకు వినోద రంగంలోఅనేకానేక మలుపులు చోటు చేసుకున్నాయి. ఓటీటీ విధానానికి దేశ వ్యాప్తంగా హిందీ కంటే తెలుగు, తమిళభాషా సినిమాలకు ఆదరణ అధికంగా ఉంది. వకీల్ సాబ్, జై భీం, తాజాగా పుష్ప సినిమాలే ఇందుకు నిండు నిదర్శనాలు. ఇప్పుడు దేశంలో ఉన్న స్మార్ట్ టీవీసెట్లలో యూ ట్యూబ్ వీక్షణ సదుపాయం ఉండటమే కాకుండా టీవీ ఉత్పాదక సంస్థలే కొన్ని చానళ్ళను ప్రమోట్ చేస్తున్నాయి. వీటిలో అత్యధికం చైనాకు చెందినవి కావడం ఇక్కడ గమనార్హం. పది బిలియన్ డాలర్ల భారతీయ వినోద టీవీ మార్కెట్‌పై సోనీ టీవీ ఉత్పాదక సంస్థకు అనుబంధంగా ఉన్న సోని ఎంటర్‌టైన్‌మెంట్, జీటీవీ రెండు కలిసి రానున్న కాలంలో ఒక నూతన ఒరవడి సృష్టించనున్నాయి. ఒక్క వార్తలే కాదు, ఏ రకమైన వినోదం ప్రజలకు అందించాలి, ప్రజలు ఏది చూసి నవ్వాలి, ఏడ్వాలి అనేది కూడ ప్రజలకు సంబంధం లేకుండా జరుగనుంది. ఇప్పుడు దేశంలోని వార్తాప్రసార రంగంలో ఉన్న సంకుచిత ధోరణి మున్ముందు వినోద రంగానికి కూడ వ్యాపించనుంది. రంగుల టీవీని ఒక్క వినోద రంగానికే కాకుండా అధికార పీఠం పదిలపర్చుకోవడానికి ఏ విధంగా మలుచుకోవాలో పాలకవర్గాలపెద్దలు ఇప్పటికే చేసి చూపించారు. ఇక ముందు కూడ సామాజిక మాధ్యమాల ఆసరాతో వారు అదే వ్యూహాన్ని అనుసరిస్తారనడంలో సందేహం లేదు.

# కోపైలట్.. చూసుకుంటుంది!

ఫోన్‌లో యాప్‌లే కాదు.. వెబ్ విహారానికి వాడే బ్రౌజర్లు కూడా ఏఐ సపోర్ట్‌తో ముందుకొస్తున్నాయి. బ్రౌజింగ్‌లోనూ వినూత్నమైన ఫీచర్స్ పరిచయం అవుతున్నాయి. మైక్రోసాఫ్ట్ 'కోపైలట్' ఇలాంటి ఫీచరే! మనం బ్రౌజర్ వాడుతున్నప్పుడు చాలా ట్యాబ్‌లు ఓపెన్ చేస్తుంటాం. వాటిని పదే పదే యాక్సెస్ చేయడం విసుగు తెప్పిస్తుంది. 'కోపైలట్' మోడ్ ఎంపిక చేసుకుంటే బ్రౌజింగ్ ఎక్స్‌పీరియన్స్ పూర్తిగా మారిపోతుంది. కోపైలట్ చాట్‌బాట్‌ను ఉపయోగించి ఓపెన్ చేసిన అన్ని ట్యాబ్స్‌ను సులభంగా మేనేజ్ చేయొచ్చు. అన్ని ట్యాబ్‌లను ఎక్స్‌ప్లోర్ చేస్తూ.. రెస్టారెంట్ బుకింగ్‌లు, ప్రొడక్ట్ కంపారిజన్‌లు, కంటెంట్‌ను సమ్మరైజ్ చేయడం.. లాంటి పనులు క్షణంలో చక్కబెట్టొచ్చు. వేర్వేరు ట్యాబ్‌లలో ఓపెన్ చేసిన హోటల్ లిస్టింగ్‌లను పోల్చవచ్చు. ఈ-షాపింగ్‌లో ఉత్తమ ప్రొడక్ట్‌ను ఎంచుకోవడానికి సాయం తీసుకోవచ్చు. వీటన్నిటికీ మీరు ట్యాబ్‌లను మార్చాల్సిన అవసరం లేదు. ఒకే క్లిక్‌తో అన్ని పనులూ జరిగిపోతాయి. అంతేకాదు.. వాయిస్ కమాండ్స్‌తో బ్రౌజర్‌ని ఆపరేట్ చేయొచ్చు. దీంతో బ్రౌజర్‌తో ఇంటరాక్ట్ అవ్వడం చాలా సులభం అవుతుంది. ఈ ఏఐ అసిస్టెంట్ యూజర్లకు సందర్భోచితంగా సాయం చేస్తుందన్నమాట. కోపైలట్ గురించి ఎడ్జ్ ప్రొడక్ట్ వైస్ ప్రెసిడెంట్ సీన్ లిండర్‌సే మాట్లాడుతూ.. 'భవిష్యత్తులో ఈ మోడ్ యూజర్ల వర్క్‌ఫ్లోకు అనుగుణంగా టాపిక్-బేస్డ్ జర్నీని రూపొందించడానికి సహాయపడుతుంది. యూజర్ పర్మిషన్‌తో, బ్రౌజర్ హిస్టరీ, క్రెడెన్షియల్స్‌ను కూడా యాక్సెస్ చేసే సామర్థ్యాన్ని కోపైలట్ మోడ్‌కు ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ ప్లాన్ చేస్తున్నద'ని చెప్పుకొచ్చారు. సింపుల్‌గా చెప్పాలంటే.. కోపైలట్ మోడ్ రాకతో బ్రౌజింగ్ మరింత సులభంగా, వ్యక్తిగతంగా మారుతుందన్నమాట! అయితే, ఏఐ అందించే




సమాచారంలో కొన్నిసార్లు తప్పులు ఉండవచ్చు. కాబట్టి, ఏదైనా చర్య తీసుకునే ముందు, వాస్తవాలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవడం ముఖ్యమని మైక్రోసాఫ్ట్ హెచ్చరిక చేయడం గమనార్హం.

# పలుకుల తల్లికి.. పదాల పల్లకి



సంగీత సాహిత్యాలు సరస్వతీ స్తనద్వయమని అలంకారికుల మాట. కానీ సి.నారాయణరెడ్డికి అవి రెండు కళ్లు. రెండిటిపైనా ఆయనకు అపారమైన ప్రేమ, ఆసక్తి. ఆయన కవిత్వం,సినీ గీతాలను పరిశీలిస్తే ఈ విషయం తెలుస్తుంది. 'కర్పూర వసంతరాయలు', 'నాగార్జున సాగరం'

కావ్యాల సాహితీమూలాలు, ఆధునిక తెలుగు సాహిత్యంలో వాటి స్థానం తెలిసిందే.అద్భుతమైన గాన యోగ్యత కలిగిన కవ్వాలీలను

ముట్టుకుంటే 'సంగీత సాహిత్య' సమాహార శైలి అనుభూతిలోకి వస్తుంది.సినిమాల్లోనూ ఈ కోవలో అనేక గీతాలు రాశారు సినారె. వాటిలో

'స్వాతి కిరణం' (1992) కోసం ఆయన రాసిన 'సంగీత సాహిత్య సమలంకృతే' గీతాన్ని మనసారా స్మరించుకుందాం.

కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన 'స్వాతి కిరణం' సినిమా పూర్తిగా సంగీతం, కళాకారులు, వారి నేపథ్యాలు, మనస్తత్వాలు ఇతివృత్తంగా తెరకెక్కింది. ఈ సినిమా కోసం సినారె మూడు గీతాలను రాశారు. 'శృతి నీవు.. గతి నీవు, ఈ నా కృతి నీవు భారతీ', 'సంగీత సాహిత్య సమలంకృతే', 'ప్రణతి ప్రణతి ప్రణతి.. ప్రణవనాద జగతికి'.. ఈ మూడు పాటలూ వేటికవే మేటి గీతాలు. సంగీత సాహిత్య కేతనాలు. భారతీయ ఆధ్యాత్మిక సంపదకు నిదర్శనాలు.

**పల్లవిజి**

సంగీత సాహిత్య సమలంకృతే
స్వరరాగ పదయోగ సమభూషితే
హే భారతీ.. మనసా స్మరామి
శ్రీ భారతీ.. శిరసా నమామి

**చరణం 1**

వేద వేదాంత వనవాసినీ.. పూర్ణ శశిహాసినీ
నాదనాదాంత పరివేషిణీ.. ఆత్మ సంభాషిణీ ?2
వ్యాసవాల్మీకి వాగ్దాయినీ ?2?
జ్ఞానవల్లీ సముల్లాసినీ%ౌ

**చరణం 2**

బ్రహ్మరసనాగ్ర సంచారిణీ.. భవ్య ఫలకారిణీ
నిత్య చైతన్య నిజరూపిణీ.. సత్య సందీపినీ ?2
సకల సుకళా సమున్మేషిణీ ?2?
సర్వరసభావ సంజీవినీ%సంగీత సాహిత్య సమలంకృతే
స్వరరాగ పదయోగ సమభాషితే

సినారె బహుభాషా కోవిధులు, తెలుగు, ఉర్దూ, ఆంగ్లంతో పాటు సంస్కృత భాషలోనూ పాండిత్యం ఆయన సొంతం. 'స్వాతి కిరణం'లోని సింహభాగం పాటలు సంస్కృత సమాసభరతమై వినిపిస్తాయి. ఈ సినిమా కథావస్తువు గురుశిష్య సంబంధం. గురువు శాస్త్రీయ సంగీతజ్ఞుడు. తన శిష్యుడి అసమాన ప్రతిభను మెచ్చుకుని, ముగ్ధుడు కాకపోగా.. అసూయాపరుడై ఆ చిరంజీవి మరణానికి కారణం అవుతాడు. చివరికి పశ్చాత్తాపం చెందుతాడు. ఇక 'సంగీత సాహిత్య సమలంకృతే' విషయానికి వస్తే గురువు తాళపత్రాల్లో ఉన్న ఒక ప్రాచీన కృతిని స్వరపరుస్తున్న సన్నివేశం కోసం ఈ గీతాన్ని కూర్చగా. దీనిని ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం గానం చేశారు. కె.వి. మహదేవన్ 'ఖరహర ప్రియ' రాగంలో దీనిని స్వరపరిచారు. ఈ గీతాన్ని పరిశీలిస్తే వాగ్దేవి, వాగ్దాయినీ అయిన సరస్వతీ దేవిని స్తుతిస్తూ చెప్పిన స్తోత్రంలాగా కనిపిస్తుంది. భారతీయుల ప్రకారం సరస్వతీ దేవి సంగీత సాహిత్యాలకు అధిదేవత. అందుకే 'సంగీత సాహిత్య సమలంకృతే' అంటూ తన కృతిని ప్రారంభించారు కవి. అటు సంగీత పరంగా, ఇటు సాహిత్య పరంగా సమానమైన వర్ణనలతో ఈ గీతంలోని చరణాలను కూర్చారు. పల్లవి మొదలుకుని ప్రతి చరణంలో అది కనిపిస్తుంది. కథ పరంగా సినిమాలో అనంతరామశర్మ (మమ్ముట్టి) ఒక ప్రాచీన కృతిని స్వరపరచాల్సి వస్తుంది. అందుకే సినారె సంస్కృత పదాలతో ఈ పాటను రాశారు. స్వరరాగ పదయోగ సమభూషిత అయిన వాగ్దేవిని 'హే భారతి మనసా స్మరామి/ శ్రీ భారతి శిరసా నమామి' అంటూ వాగ్దేవిని సంగీతాధిదేవతగా స్తుతిస్తూనే, వెంటనే 'వేద వేదాంత వనవాసినీ' అంటూ సాహిత్య పరంగా కీర్తిస్తారు. వేదాలు.. భారతీయ సాహిత్య సంస్కృతులకు తొలి ఆనవాళ్లు, భారతీయ జీవన మూలాలకు పతాకలు! ఆ తర్వాతి పంక్తుల్లో 'నాద నాదాంత పరివేషిణీ' అంటూ సంగీతాత్మకం చేస్తారు. వేదాంత పదానికి సరితూగేట్టు నాదాంతం అనే ప్రయోగం చేశారు సినారె. 'బ్రహ్మరసనాగ్ర సంచారిణీ భవ్యఫలకారిణీ/ నిత్య చైతన్య నిజరూపిణీ సత్య సందీపినీ' అన్న చరణంలో సరస్వతీ దేవి బ్రహ్మ నాలుకపైన నివసిస్తుందని అన్నదానిని ప్రతీకగా చెబుతారు కవి. భవ్యఫలం అనేది కైవల్య పదం అని కవి భావన. ముగింపులో 'సకల సుకళా సమున్మేషిణీ / సర్వరసభావ సంజీవినీ%ౌ%' అంటూ వాగ్దేవిని సకల కళా సమున్మేషిణిగా వర్ణిస్తారు కవి. ఆహా! చదువుల తల్లికి ఇంతటి గొప్ప కృతి చదివించిన సినారె పుంభావ సరస్వతే అనిపిస్తారు.

# వర్క్ స్పేస్‌లో వర్త్‌ఫుల్‌గా..




కంప్యూటర్, ల్యాపీ లేకుండా ఒక్కరోజు గడవడం అసాధ్యం. ఐటీ జాబ్ చేసే ఉద్యోగి.. డిగ్రీ చదివే విద్యార్థి.. స్టార్టప్ నడిపే యువ ఆంత్రప్రెన్యూర్.. ఎవరైనా కావచ్చు. గంటలు గంటలు వాటిపైనే పని. ఈ క్రమంలో చాలామంది గమనించరు గానీ.. శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. మౌస్ ఎక్కువగా వాడటం వల్ల మణికట్టు దగ్గర నల్లగా కాయ కాసేస్తుంది. మోచేయి గుంజడం.. నడుం నొప్పి.. మెడ లాగడం.. కాళ్ల తిమ్మిర్లు ఇలా పలు రకాల సమస్యలు వస్తుంటాయి. వాటిని గమనించకపోతే, పెద్ద అనారోగ్య సమస్యలకు దారి తీయొచ్చు.అందుకే స్మార్ట్‌గా పని చేయాలి. అందుకే ఈ స్మార్ట్ గ్యాడ్జెట్‌లు. వీటిని వాడితే పని ప్రశాంతంగా సాగిపోతుంది! ప్రయత్నించి చూడండి.

**మోచేతికి మంచి సపోర్ట్**

చేయి లాగడం.. భుజం నొప్పి సమస్యలకు ఆర్మ్ రెస్ట్ ప్యాడ్‌ను వాడొచ్చు. ఇది చేతికి, భుజానికి మంచి సపోర్ట్ ఇస్తుంది. దీన్ని టేబుల్, ఆఫీస్ డెస్క్‌కు సులభంగా అమర్చుకోవచ్చు. దీంట్లో ఉండే మెమరీ ఫోమ్ మెత్తగా ఉండి, మన చేతిమీద ఒత్తిడిని తగ్గిస్తుంది. దీంతో మెడ, చేతులు, భుజాల మీద ఎక్కువ స్ట్రెయిన్ పడదు. ఇది వాడేటప్పుడు చాలా సౌకర్యంగా అనిపిస్తుంది. ప్యాడ్‌ను 180 డిగ్రీల్లో ఎటైనా తిప్పుకోవచ్చు. కుడి, ఎడమ చేతులకు అనుకూలంగా దీన్ని మార్చుకోవచ్చు. ఐప్యాడ్‌లపై డ్రాయింగ్స్ వేసేవారికి కూడా చక్కగా ఉపయోగపడుతుంది. దీన్ని బ్యాగులో పెట్టుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ఎప్పుడైనా అవసరం లేకపోతే పక్కకు తిప్పి పెట్టుకోవచ్చు.

**ఫ్యాడ్ ధర రూ.999**

**దొరుకు చోటు:** https://bit.ly/3VoXy8m

**కాళ్ల తిమ్మిర్లకు చెక్**

**19**

ఇంటి నుంచి పని చేసేవారికి, ఆఫీసులో గంటల తరబడి కూర్చునే వారికి ఎర్గోనామిక్ ఫుట్‌రెస్ట్ చక్కని ఆప్షన్. వెన్ను, కాళ్లకు మంచి సపోర్ట్ ఇస్తుంది. కూర్చునే భంగిమ మెరుగుపడుతుంది. పాదాలు, కాళ్లు, వెన్నుకు సరైన సపోర్ట్ దొరుకుతుంది. కుర్చీలో కూర్చుని కాళ్లు దీనిపైన పెట్టుకోవచ్చు. ఈ ఫుట్‌రెస్ట్‌ను మనకు నచ్చిన విధంగా మార్చుకోవచ్చు. ఎత్తును ఆరు రకాలుగా అడ్జెస్ట్ చేసుకునే వీలుంది. సోఫా మీద కూర్చున్నప్పుడు కూడా చక్కగా వాడుకోవచ్చు. ఫుట్‌రెస్ట్ మధ్యలో ఉన్న 'మసాజ్ రోలర్స్'తో పాదాలను మసాజ్ చేసుకోవచ్చు కూడా. స్టాండ్ కింద ఉన్న యాంటి స్లిప్ ప్యాడ్స్.. ఫుట్‌రెస్ట్ జారకుండా పట్టుకుంటాయి. సైజు చిన్నగా ఉండటంతో ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు.

**ఫుట్‌రెస్ట్ ధర రూ.1549**

**దొరుకు చోటు:** https://bit.ly/4p7aCNw

**మణికట్టు పట్టు తప్పకుండా!**

**20**

కంప్యూటర్, ల్యాప్‌టాప్.. దేనిపై పని చేస్తున్నా మౌస్ వాడకం అనివార్యం. ఈ క్రమంలో చేతి మణికట్టు నొప్పి, కీళ్ల సమస్యలు మామూలే. ఈ ఇబ్బంది నుంచి బయటపడేందుకు రిస్ట్ రెస్ట్ ప్యాడ్స్‌ను వాడొచ్చు. ఈ జెల్ మెమొరీ ఫోమ్ ప్యాడ్స్ ఎలాంటి నొప్పి లేకుండా ఎక్కువసేపు పనిచేసేందుకు ఉపయోగపడతాయి. ఇవి చేతికి చక్కని సపోర్ట్ ఇస్తాయి. టైప్ చేసేటప్పుడు, మౌస్ వాడేటప్పుడు చేతిని ఒకే పొజిషన్‌లో ఉంచుతాయి. దీంతో కీళ్లపై ఎక్కువ ఒత్తిడి పడదు.

# ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం





దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని అన్నారు విద్యావేత్త కొఠారి. ఆయన చెప్పినట్టు దేశ భవిష్యత్తు బాగుండాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి. కానీ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస వసతులు కూడా అందడం లేదు. ముఖ్యంగా విద్యార్థినులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుండటం శోచనీయం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో టాయిలెట్స్ కొరత ప్రధానమైనది. ఇటీవల విడుదలైన యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యూడైస్) 2024-2025 నివేదిక కూడా ఇదే విషయాన్ని నొక్కిచెప్పింది. ఈ సమస్య విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, వారి విద్యాభ్యాసంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నది. యూడైస్ నివేదిక ప్రకారం.. తెలంగాణలో మొత్తం 29,421 కో-ఎడ్యుకేషన్ పాఠశాలలున్నాయి. ఇందులో దాదాపు 1,752 పాఠశాలల్లో బాలికలకు టాయిలెట్స్ లేకపోవడం మన విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతున్నది. 1,100 పాఠశాలల్లో టాయిలెట్స్ ఉన్నప్పటికీ అవి నిరుపయోగంగా మారాయి. ఈ సమస్య బాలికలకే పరిమితం కాలేదు. బాలురు కూడా ఇదే దుస్థితిని ఎదుర్కొంటున్నారు. సుమారు 4,069 పాఠశాలల్లో బాలురకు టాయిలెట్స్ లేవు. 1,400 పాఠశాలల్లో ఉన్నప్పటికీ నిరుపయోగమే. ప్రభుత్వ పాఠశాలల పట్ల సర్కారు నిర్లక్ష్యాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. టాయిలెట్స్ లేకపోవడంతో చాలా మంది విద్యార్థినులు నీళ్లు తాగేందుకు జంకుతున్నారు. ఆరుబయట టాయిలెట్స్‌కు వెళ్లాల్సి వస్తుందనే భయంతో విద్యార్థినులు నీళ్లు తాగడం మానేస్తున్నారు. దీని వల్ల విద్యార్థినులు డీహైడ్రేషన్, మూత్ర సంబంధిత సమస్యల బారినపడుతున్నారు. ముఖ్యంగా బాలికలు యుక్త వయసులో ఉన్నప్పుడు వ్యక్తిగత పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. సరైన టాయిలెట్స్ లేని కారణంగా వారు పాఠశాలకు వెళ్లడానికి ఇష్టపడటం లేదు. రుతుస్రావ సమయంలో వారి కష్టాలు వర్ణనాతీతం. చాలామంది పాఠశాలలకు గైర్హాజరవుతున్నారు. ఇది వారి విద్యాభ్యాసానికి పెద్ద అడ్డంకిగా మారుతున్నది.

బాలికల డ్రాపౌట్స్‌కు ఇది కూడా ఒక కారణం. విద్యార్థినులే కాదు, ఉపాధ్యాయినులూ ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు భద్రత, భోజనం, ఆరోగ్యం కల్పించాలి. కానీ, ఇవేవీ రాష్ట్రంలో అమలు కావడం లేదని యూడైస్ నివేదికను చూస్తే అర్థమవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాల పిల్లలే ఎక్కువగా చదువుకుంటారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తే ఈ వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసినట్టే విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకున్న ముఖ్యమంత్రే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలకు బాధ్యత వహించాలి. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తే విద్యారంగం సమస్యలు పరిష్కారమైనట్టేనని భావిస్తున్న ప్రభుత్వ ఆలోచన విధానం మారాలి. విద్యారంగానికి బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించకపోవడమే ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడానికి ప్రధాన కారణం. తాము అధికారంలోకి వస్తే విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చాక 7.57 శాతం నిధులే కేటాయించి పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేసింది. విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకున్న ముఖ్యమంత్రే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలకు బాధ్యత వహించాలి. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తే విద్యారంగం సమస్యలు పరిష్కారమైనట్టేనని భావిస్తున్న ప్రభుత్వ ఆలోచన విధానం మారాలి. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించినప్పుడే విద్యారంగం సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమవుతాయి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల నాయకులతో చర్చలు జరిపినట్టే.. పాఠశాలలు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలతోనూ ప్రభుత్వాలు చర్చలు జరపాలి. అప్పుడే క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు పాలకులకు తెలుస్తాయి. తద్వారా ఆ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. పాఠశాలల్లో టాయిలెట్స్ లేకపోవడం వల్ల విద్యార్థినుల ఆత్మగౌరవానికి భంగం కలుగుతున్నది. పాఠశాలల్లో సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. టాయిలెట్స్ సమస్యను పరిష్కరించకపోతే, అది విద్యావ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడమంటే భవిష్యత్తు తరాల ఆరోగ్యంతో చెలగాటమాడటమే కాదు, విద్యను నిర్లక్ష్యం చేయడమే. పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి. విద్యార్థి సంఘాలతోపాటు విద్యావేత్తలు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

# తుంటికి తక్షణ రక్షణ.. శస్త్రచికిత్సలో అత్యాధునిక పద్ధతులు







**సర్జరీ తర్వాతి రోజే నడిచే వెసులుబాటు**

తుంటి ఎముకలుసాధారణంగా చాలా బలంగా ఉంటాయి. అంటే ఈ తుంటి ఎముకలు అంత సులువుగా దెబ్బతినవు. యుక్త వయసు వారిలో ఏదైనా పెద్ద ప్రమాదాల్లో గాయాలకు గురైనప్పుడు తప్ప తుంటి ఎముకలు విరగడం అన్నది జరగదు. నడుచుకుంటూ ప్రమాదవశాత్తు కింద పడటం, మెట్లు దిగుతూ జారిపడిన సందర్భాల్లో సాధ్యమైనంత వరకు తుంటి విరగదు. కానీ, వయసు పైబడిన వారిలో అంటే 60-70 ఏండ్లు దాటిన వారి పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంటుంది. అలా నడుస్తూ కిందపడినా తుంటి ఎముక విరిగే ప్రమాదం ఉంటుంది. దీనికి కారణం వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనం కావడమే పెద్ద వయసులో తుంటి ఎముక దెబ్బతింటే వాళు కూర్చున్న చోటు నుంచి, పడుకున్న చోటు నుంచి పైకి లేవలేరు. నడవ లేరు కూడా! తుంటి ఎముక విరిగిన వారికి సరైన చికిత్స అందించకపోతే వాళ్లు మంచానికే పరిమితమవుతారు. దీనివల్ల శరీరంలో కదలికలు లేకపోవడంతో కొత్త రోగాలు పలకరిస్తాయి. అయితే ఇలాంటి రోగులకు గతంలో చికిత్స చేయాలంటే కూడా వయసు కారణంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యేవి. వాటిని అధిగమించి చికిత్స అందించేలోపు రోగులు ప్రాణాపాయస్థితిలోకి వెళ్లే పరిస్థితి ఉండేది. కానీ, ఇప్పుడు అలాంటి సమస్యలను అధిగమించేందుకు అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని చెబుతున్నారు ఆర్థో వైద్య నిపుణులు. సర్జరీ జరిగిన మరుసటి రోజే రోగి లేచి స్వతహాగా నడవవచ్చంటున్నారు. తుంటి ఎముక శస్త్ర చికిత్సలో వచ్చిన అత్యాధునిక వైద్య పద్ధతులు ఏమిటి? వాటి వల్ల రోగికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం. యుక్తవయసు వారిలో కంటే 60-70 ఏండ్లు దాటిన వృద్ధుల్లో ఎముకలు చాలా బలహీనంగా ఉంటాయి. దీనికి ప్రధాన కారణం వయసు పెరిగే కొద్దీ ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోతూ ఉంటుంది. ఇలా ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోవడాన్నే వైద్య పరిభాషలో 'ఆస్టియోపొరోసిస్' అంటారు. దీనివల్ల వృద్ధులు నడుస్తూ కిందపడిపోయినా లేక తేలికపాటి గాయాలైనా కూడా వారిలో ఎముకలు విరిగిపోయే ప్రమాదం ఎక్కువ. ముఖ్యంగా వృద్ధులు నడుస్తూ కాలు జారి కింద పడటం, లేదా తట్టు తగిలి పడటం, బాత్రూమ్‌లో జారి పడటం లాంటివి జరిగినప్పుడు వారిలో తుంటి ఎముక విరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

01

**ప్రాణాల మీదికి..**

సాధారణంగా తుంటి విరిగిన రోగులు మంచానికే పరిమితమవుతారు. సకాలంలో శస్త్రచికిత్స చేయకపోతే వారు లేచి నడవలేరు, కూర్చోలేరు. దీంతో శరీరంలో కదలికలు లేక, మంచానికే పరిమితమవుతారు. దీనివల్ల బెడ్‌సోర్స్ వచ్చి, రోగి మరింత బలహీనమవుతాడు. శరీరంలో కదలికలు లేకపోవడంతో జీవక్రియలు నిలిచిపోయి గుండె, కాలేయం, ఊపిరితిత్తులు లాంటి ప్రధాన అవయవాల పనితీరు మందగించి రోగి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది.

**అన్నీ కలిసొస్తేనే..**

తుంటి ఎముక విరిగినప్పుడు గతంలో జరిపే శస్త్రచికిత్సల్లో ఇంప్లాంట్స్‌ను వేసి ఎముకలను అతికించేవారు. అయితే వయసు కారణంగా రోగి ఎముకలు బలహీనంగా ఉండటం వల్ల తుంటి ఎముక డొల్లగా మారి, ఇంప్లాంట్‌కు వేసిన స్క్రూలు ఊడిపోవడం, ఎముక మళ్లీ విరిగిపోవడం జరిగి శస్త్రచికిత్సలు విఫలమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండేవి. అంతే కాకుండా రోగికి శస్త్రచికిత్స చేయాలంటే అందుకు సంబంధించిన కొన్ని ప్రాథమిక వైద్యపరీక్షలు చేయాల్సి ఉంటుంది. అందులో ముఖ్యంగా గుండె పరీక్ష, బీపీ, షుగర్, కాలేయం, కిడ్నీ తదితర అవయవాల పనితీరుకు సంబంధించిన పరీక్షలు చేయాల్సి ఉంటుంది. అయితే వృద్ధుల్లో చాలామందికి కొన్ని అనారోగ్య సమస్యలు ఉండటం వల్ల%ౌ% ముందుగా వాటికి చికిత్స చేయాల్సి వచ్చేది. అన్నీ కుదురుకున్న తరువాతే తుంటికి శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చేది. దీంతో పుణ్యకాలం కాస్తా గడిచి.. రోగి ఆరోగ్యం మరింత దెబ్బతినేది. కొన్ని సందర్భాల్లో శస్త్ర చికిత్స చేసేలోపే రోగి మృత్యువాతపడేవాడు. వీటన్నింటినీ అధిగమించడానికి హిప్ ఫ్రాక్చర్ సర్జరీల్లో అత్యాధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి.

**ఆధునిక చికిత్సా పద్ధతులు**

తుంటి ఎముక విరిగిన రోగులకు అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. అందులో ముఖ్యంగా 5 విధానాలు ఉన్నాయి. 1. టైమ్ టు థియేటర్ 2. కాంప్రహెన్సివ్ ఆర్థో జరియాట్రిక్ కేర్ 3. అనస్తీషియా అండ్ పెయిన్ మేనేజ్‌మెంట్ 4. అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్ 5. అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్

**టైమ్ టు థియేటర్**

తుంటి ఎముక విరిగిన రోగికి నిర్ణీత సమయంలో చికిత్స అందించాలి. అంటే 48 గంటల్లో శస్త్రచికిత్స చేయాలి. ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన ఆధునిక పద్ధతిలో రోగికి వేరే ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, వాటికి చికిత్స అందిస్తూనే మరో పక్క తుంటికి శస్త్రచికిత్స చేస్తారు. ఇలా చేయడం వల్ల రోగికి వైకల్యంతోపాటు ప్రాణాపాయం తగ్గినట్లు పలు అధ్యయనాల్లో వెల్లడైంది. కాంప్రహెన్సివ్ ఆర్థో జరియాట్రిక్ కేర్ : వయసు పైబడిన వారిలో ఏదో ఒక అనారోగ్య సమస్య ఉండటం సర్వసాధారణం. అందుకని ఆధునిక పద్ధతిలో జరియాట్రిషన్ పర్యవేక్షణలో శస్త్రచికిత్సకు ముందు, సర్జరీ సమయంలో, ఆ తరువాత కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వయసురీత్యా ఉన్న అనారోగ్య సమస్యలకు చికిత్స అందించడం జరుగుతుంది. అనస్తీషియా, పెయిన్ మేనేజ్‌మెంట్ : తుంటి విరిగిన రోగులకు తీవ్రమైన నొప్పి ఉంటుంది. రోగులు అటూ, ఇటూ కదల్లేని పరిస్థితి. దీనివల్ల అప్పటికే ఉన్న గుండె సమస్యలు లేదా కిడ్నీ, కాలేయ సమస్యలు వంటివి మరింత తీవ్రమవుతాయి. అందుకని పెయిన్ రిలీవింగ్ పద్ధతులైన ఫేసియా, ఇలియకా బ్లాక్, రీజినల్ బ్లాక్ చికిత్స అందించడం జరుగుతుంది. దీనివల్ల రోగిలో నొప్పిని తగ్గించడంతో పాటు నొప్పి నివారణ కోసం అందించే మందుల డోస్‌ను తగ్గించడం జరుగుతుంది. ఇలా ఔషధాల డోస్ తగ్గించడంతో దుష్ప్రభావాలు కూడా తగ్గుతాయి.

**అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్**

తుంటి ఫ్రాక్చరైన రోగి మంచానికే పరిమితమవడం ఒకప్పటి మాట. ఇప్పుడు ఆ అవసరం లేదు. సర్జరీ జరిగిన రెండో రోజు నుంచే రోగి అటూ ఇటూ కదలడం, లేచి నిలబడటం, నడవటం లాంటివి చేయవచ్చు. ఫిజియోథెరపిస్టుల సహకారంతో రోగిని కచ్చితంగా నడిపించడమే ఈ అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్.

**సెకండరీ ప్రివెన్షన్**

తుంటి ఆపరేషన్ తరువాత రోగి బాగానే నడుస్తున్నాడు కదా అని నిర్లక్ష్యం చేస్తే రెండో వైపు తుంటి విరిగే అవకాశం ఉంటుంది. ఎందుకంటే వయసు వల్ల వచ్చే ఆస్టియోపొరాసిస్ వల్ల ఎముకలు బలహీనపడతాయి. అందుకని సర్జరీ తరువాత ఆస్టియోపొరాసిస్ చికిత్స తప్పనిసరి. దీని వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి.

**అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్**

అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్‌లో రెండు పద్ధతులు ఉన్నాయి. 1.ట్రామా సిమ్ 2. డ్యూయల్ మొబిలిటీ హిప్ రీప్లేస్‌మెంట్

1. ట్రామాసిమ్ పద్ధతి : సాధారణ పద్ధతిలో అయితే సర్జరీ చేసేటప్పుడు బలహీనమైన ఎముకను ఇంప్లాంట్ (రాడ్)తో బిగిస్తారు. అయితే సర్జరీ తరువాత రోగి నడిచేటప్పుడు ఈ ఇంప్లాంట్ కదలికకు గురై చికిత్స విఫలమయ్యే అవకాశాలు ఎక్కువ. అందుకని ట్రామాసిమ్ పద్ధతిలో ఎముకను ఇంప్లాంట్ కదలకుండా గట్టిగా పట్టుకునే విధంగా బోన్ సిమెంట్‌ను ఇంజక్ట్ చేస్తారు. దీని వల్ల ఎముక, ఇంప్లాంట్, సిమెంట్ కలిసి ఒక బలమైన నిర్మాణంగా మారుతుంది. ఫలితంగా శస్త్రచికిత్స జరిగిన రెండో రోజు నుంచే లేచి నడిచే విధంగా రోగి బరువును శస్త్రచికిత్స చేసిన ఎముక మోయగలుగుతుంది.

2. డ్యూయల్ మొబిలిటీ హిప్ రీప్లేస్‌మెంట్ : వృద్ధులు కిందపడి గాయాలైనప్పుడు కొన్ని సందర్భాలలో తుంటి ఎముక పూర్తిగా దెబ్బతింటుంది. అలాంటప్పుడు తుంటి మార్పిడి చేయాల్సి వస్తుంది. అయితే సాధారణంగా తుంటి మార్పిడి చేసినప్పుడు కృత్రిమ కీళ్లు తొలగిపోయే అవకాశం ఉంటుంది. అదే డ్యూయల్ మొబిలిటీ పద్ధతిలో అయితే ఇలా కృత్రిమ కీళ్లు తొలగిపోయే అవకాశాలు చాలా తక్కువ.

# ఆర్‌ఎస్‌వీ ఇన్‌ఫెక్షన్ అంటే..



పిల్లల పెంపకం మా అన్నయ్య పాపకు తొమ్మిది నెలలు. వారం రోజుల క్రితం బాగా దగ్గు, జలుబు, జ్వరం వచ్చింది. మూడు రోజుల తర్వాత ఎగపోత మొదలైంది. న్యుమోనియా అనుకొని హాస్పిటల్‌కి తీసుకెళ్లాం. వైద్యులు న్యుమోనియా కాదన్నారు. అయిదు రోజులు హాస్పిటల్‌లో ఉన్నాం. ఆర్ఎస్‌వీ ఇన్‌ఫెక్షన్ వల్ల ఇలా అవుతున్నదని చెప్పారు. అసలు ఆర్ఎస్‌వీ అంటే ఏమిటి? దానిని టీకాలతో నివారించలేమా? రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్ (ఆర్ఎస్‌వీ) వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్‌ని 'బ్రాంకియోలైటిస్' అంటారు. ఇది ఏడాదిలోపు చిన్న పిల్లల్లో ఎక్కువగా వస్తుంది. పెద్దలకూ రావొచ్చు. కానీ, సాధారణ జలుబులాగా ఉంటుంది. వయసు ఎంత తక్కువగా ఉంటే అంత ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఒకటి, రెండేళ్ల పిల్లల్లో దాదాపు పది రోజులు ఇన్‌ఫెక్షన్ ఉంటుంది. మూడు నాలుగు రోజుల తర్వాత దీని లక్షణాల తీవ్రత పెరుగుతుంది. దగ్గు, జలుబు, జ్వరంతో ఖంగు ఖంగుమని ఏకధాటిగా దగ్గుతుంటారు. కొంతమంది పిల్లల్లో ఆయాసం వస్తుంది. ఆక్సిజన్ లెవెల్ తగ్గుతుంది. మూడు నాలుగు రోజులు అలా ఉండి తగ్గుతుంది.

## బీకేర్‌ఫుల్..! ఫుడ్ డెలివరీ ముసుగులో కొత్తరకం మోసం.. ఆదమరిస్తే అంతే సంగతులు..!




ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేయడం నేటి ఉరుకులు పరుగుల జీవితంలో ఒక సాధారణ భాగంగా మారింది. యాప్‌లో ఆర్డర్ చేస్తే వేడి వేడి ఆహారం నిమిషాల్లోనే మీ ఇంటికే చేరుతుంది. అయితే, సైబర్ నేరస్థులు ఈ ట్రెండ్‌ను ఆసరాగా చేసుకుని కొత్త వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇటీవల, ఫుడ్ డెలివరీ పేరుతో మోసగించిన అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేయడం నేటి ఉరుకులు పరుగుల జీవితంలో ఒక సాధారణ భాగంగా మారింది. యాప్‌లో ఆర్డర్ చేస్తే వేడి వేడి ఆహారం నిమిషాల్లోనే మీ ఇంటికే చేరుతుంది. అయితే, సైబర్ నేరస్థులు ఈ ట్రెండ్‌ను ఆసరాగా చేసుకుని కొత్త వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇటీవల, ఫుడ్ డెలివరీ పేరుతో మోసగించిన అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. కొన్నిసార్లు, ఆర్డర్ రద్దు చేశారని పేర్కొంటూ నకిలీ కాల్స్ వస్తున్నాయి. కొన్నిసార్లు, రీఫండ్ అనే నెపంతో, ఌూ లేదా బ్యాంక్ వివరాలను తస్కరిస్తున్నారు. కొన్నిసార్లు, డెలివరీ ఏజెంట్లుగా నటిస్తూ మోసగాళ్ళు లింక్‌లను పంపుతున్నారు. వాటిపై క్లిక్ చేయడం వల్ల మీ ఫోన్ లేదా బ్యాంక్ ఖాతా ప్రమాదంలో పడవచ్చు. దీని అర్థం మోసగాళ్ళు మీ డబ్బును పొందడానికి మీరు ఆహారాన్ని ఆర్డర్ చేయడానికి ఉపయోగించే అదే యాప్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ విషయాలను గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. సైబర్ నేరస్థులు మొదట ఫుడ్ డెలివరీ గురించి వినియోగదారులకు కాల్ చేస్తారు. లేదంటే మెసెజ్ పంపుతారు. కొన్నిసార్లు, డెలివరీ యాప్ కోసం కస్టమర్ సర్వీస్‌గా నటిస్తూ మీ ఆర్డర్ రద్దు అయ్యింది. మీకు రీఫండ్ అందుతుందని చెబుతారు. అప్పుడు వారు ఒక లింక్ పంపుతారు. లేదా ఌూ కోసం అడుగుతారు. మీరు లింక్‌ను తెరిచిన తర్వాత లేదా ఌూని షేర్ చేసిన తర్వాత, మీ బ్యాంక్ ఖాతా నుండి డబ్బును విత్‌డ్రా చేసుకుంటారు. కొన్ని సందర్భాల్లో, మోసగాళ్ళు నిజమైనవిగా కనిపించే నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్‌లను కూడా సృష్టిస్తారు. వ్యక్తులు తమ వివరాలను నమోదు చేసి స్కామ్‌కు బలైపోతారు. కొన్నిసార్లు, వారు డెలివరీ ఏజెంట్ల వలె నటించి చెల్లింపులను ప్రాసెస్ చేయడానికి మీ ఇంటికి వస్తామని చెబుతారు. అందువల్ల, ఏదైనా తెలియని కాల్, లింక్ లేదా యాప్‌ను విశ్వసించకపోవడం మంచిది. ఇలాంటి మోసాలను నివారించడానికి, కొన్ని ప్రాథమిక విషయాలను గుర్తుంచుకోవడం ముఖ్యం. ముందుగా, ఏదైనా ఫుడ్ డెలివరీ కాల్‌ను వెంటనే నమ్మవద్దు. యాప్‌లోని ఆర్డర్ వివరాలను ఎల్లప్పుడూ తనిఖీ చేయండి. ఎవరైనా రీఫండ్ లేదా చెల్లింపు అప్‌డేట్ కోసం లింక్‌ను పంపితే, దానిపై క్లిక్ చేయకుండా ఉండండి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఌూలు, బ్యాంక్ వివరాలు లేదా కార్డ్ నంబర్‌లను షేర్ చేయవద్దు. ఎవరైనా కస్టమర్ సర్వీస్‌గా నటిస్తూ సమాచారం అడుగుతుంటే, ముందుగా యాప్‌లోని అధికారిక నంబర్‌ను సంప్రదించండి. అలాగే, తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేయకుండా ఉండండి. కొంచెం జాగ్రత్తగా ఉండటం వల్ల తీవ్రమైన నష్టాల నుండి మిమ్మల్ని కాపాడుకోవచ్చు.

## ఎఫెక్ట్ మామూలుగా లేదుగా.. దేశవ్యాప్తంగా ఇండక్షన్ స్టవ్‌లను ఎగబడి కొంటున్న జనాలు



ఇండక్షన్ పొయ్యిలకు డిమాండ్ పెరుగుతోంది. ఎల్పీజీ కొరత ప్రభావంతో దేశవ్యాప్తంగా ఇండక్షన్ కుక్‌టాప్‌లు ఇప్పుడు ప్రత్యామ్నాయ వంట సాధనంగా వేగంగా ప్రాచుర్యం పొందుతున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో వీటి డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్.. దేశవ్యాప్తంగా వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల కొరత, సరఫరా అంతరాయం కారణంగా ఇండక్షన్ కుక్‌టాప్‌ల విక్రయాలు ఒక్కసారిగా పెరిగాయి. ఎల్పీజీ అందుబాటులో లేకపోవడంతో సాధారణ కుటుంబాలు, హోటల్ యజమానులు ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టవ్‌లను కొనుగోలు చేయడానికి దుకాణాలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల వైపు పరుగులు పెడుతున్నారు. స్థానిక విక్రేతలతో పాటు ఈ-కామర్స్ సంస్థలు కూడా ఇటీవల రోజుల్లో ఇండక్షన్ స్టవ్‌ల అమ్మకాలు గణనీయంగా పెరిగాయని చెబుతున్నాయి. ముఖ్యంగా ఖీశ్రీఇజూఝతీ, ాూఝఓశీఅ వంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో డిమాండ్ ఒక్కసారిగా పెరిగినట్లు సమాచారం. ఫ్లిప్‌కార్ట్ వెల్లడించిన వివరాల ప్రకారం.. గత నాలుగు నుంచి ఐదు రోజులలో ఇండక్షన్ కుక్‌టాప్‌ల అమ్మకాలు గత మూడు నుంచి నాలుగు వారాల కంటే మూడు రెట్లు పెరిగాయి. ముఖ్యంగా ణవశ్రీష్ట్రఱ, ఖశీశ్రీఎష్టు, ఖ్ఝతీ ూతీఝఎవంష్ట్ర ప్రాంతాల్లో ఎక్కువగా కొనుగోళ్లు నమోదయ్యాయి. ప్రస్తుత గ్లోబల్ పరిస్థితుల నేపథ్యంలో ఇండక్షన్ కుక్‌టాప్‌లు ఒకప్పుడు కిచెన్ అప్‌గ్రేడ్‌గా భావిస్తే ఇప్పుడు చాలా కుటుంబాలకు అవి అవసరమైన ప్రత్యామ్నాయంగా మారాయని ఫ్లిప్‌కార్ట్ ప్రతినిధి తెలిపారు. ఎల్పీజీ ధరలు పెరగడం, సరఫరా సమస్యలు రావడం వంటి కారణాల వల్ల వినియోగదారులు ముందుగానే ఇండక్షన్ స్టవ్‌లను కొనుగోలు చేస్తున్నారని చెప్పారు.

ఇక Amazon India కూడా ఇండక్షన్ కుక్‌టాప్‌లకు భారీ డిమాండ్ నమోదైందని వెల్లడించింది. సాధారణ రోజులతో పోలిస్తే గత 24 గంటల్లో Amazon.in వెబ్‌సైట్‌లో ఇండక్షన్ స్టవ్‌లకు 20 రెట్లు ఎక్కువ డిమాండ్ వచ్చినట్లు సంస్థ తెలిపింది. ఇక ఆఫ్‌లైన్ దుకాణాల్లో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా ముంబైలోని పలు ఎలక్ట్రానిక్ స్టోర్లలో ఇండక్షన్ స్టవ్‌ల కొనుగోళ్లు, విచారణలు గణనీయంగా పెరిగాయని విక్రేతలు చెబుతున్నారు. థానేలోని మన్‌పాడా ప్రాంతంలో ఉన్న గోల్డెన్ స్టీల్ అండ్ అప్లయెన్సెస్ స్టోర్ మేనేజర్ సాగర్ సత్రా మాట్లాడుతూ.. గతంలో రోజుకు 5 నుంచి 7 గ్యాస్ స్టవ్‌లు అమ్ముడవుతుండగా, వారానికి 2--3 ఇండక్షన్ స్టవ్‌లు మాత్రమే అమ్ముడయ్యేవని తెలిపారు. అయితే గత వారం రోజులుగా ఇండక్షన్ స్టవ్‌ల విక్రయాలు వారానికి 10 వరకు చేరి ఐదు రెట్లు పెరిగాయని చెప్పారు. అలాగే కల్బాదేవిలోని అట్లాంటా ఎంటర్‌ప్రైజెస్ స్టోర్‌లో కూడా డిమాండ్ పెరిగినట్లు విక్రేతలు తెలిపారు. సాధారణంగా రోజుకు ఒకటి లేదా రెండు విచారణలు మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడు ఒకే రోజులోనే నలుగురు కస్టమర్లు ఇండక్షన్ స్టవ్‌లు కొనుగోలు చేశారని వారు పేర్కొన్నారు. మరోవైపు, ఎల్పీజీ కొరత కొనసాగితే ఇండక్షన్ స్టవ్‌ల విక్రయాలు మరింత పెరిగే అవకాశం ఉందని విక్రేతలు భావిస్తున్నారు. మలాడ్‌లోని బిగ్ బి అప్లయెన్సెస్ స్టోర్‌కు చెందిన +శీఝతీస్మ్తుఅ ఎతీఅజవఎఱ మాట్లాడుతూ, వాణిజ్య ఎల్పీజీ సరఫరా పూర్తిగా అంతరాయం కలగడంతో కొన్ని హోటల్ యజమానులు కూడా పెద్ద ఇండక్షన్ స్టవ్‌ల గురించి విచారణ చేస్తున్నారని తెలిపారు. గ్యాస్ స్టవ్‌లతో పోలిస్తే ఇండక్షన్ కుక్‌టాప్‌లు ఓపెన్ ఫ్లేమ్‌ను ఉపయోగించవు. ఇవి ఎలక్ట్రోమాగ్నెటిక్ టెక్నాలజీ ద్వారా పాత్రను నేరుగా వేడిచేస్తాయి. అందువల్ల ఎల్పీజీ సిలిండర్ల అవసరం లేకుండా వంట చేయడం సాధ్యమవుతుంది.

## చమురు ధరల నియంత్రణలో భారత్ సక్సెస్.. అమెరికా రాయబారి ప్రశంసలు



ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితుల క్రమంలో ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. అయితే వీటిని కట్టడి చేసేందుకు భారత్ ప్రయత్నాలను అమెరికా రాయబారి సెర్గియా గోర్ ప్రశంసించారు. భారత్ పాత్ర కీలకంగా ఉందని, అమెరికా కూడా మద్దతుగా ఉంటుందని ప్రకటన జారీ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. యుద్ధ పరిస్థితుల క్రమంలో రవాణా స్తంభించిపోవడంతో చమురు ధరలు అంతర్జాతీయ స్థాయలో పెరుగుతున్నాయి. ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేయడంతో ఇంధన సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దాదాపు ఎక్కువ మొత్తంలో రావాణా ఈ మార్గం ద్వారానే జరుగుతోంది. ఈ క్రమంలో ముడి చమురు ధరలపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలను స్థిరంగా ఉంచడానికి భారత్ కీలక పాత్ర పోషిస్తుందని, భారత్ పాత్ర ప్రశంసనీయమని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ధరలను సిర్థంగా ఉంచేందుకు ఇండియా గొప్ప భాగస్వామిగా ఉందని, రష్యా నుంచి భారత్ చమురును కొనుగోళ్లు చేసేందుకు అమెరికా అనుమతి ఇవ్వడం అందులో భాగమేనని అన్నారు. ఈ మేరకు తన ఎక్స్ అకౌంట్‌లో ఆయన ఓ పోస్ట్ పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద చమురు వినియోగదారు, ఉత్పత్తి చేసే దేశాల్లో భారత్ ఒకటి ఉందని, ముడి చమురు ధరల్లో స్థిరత్వం కోసం భారత్, అమెరికా చేతులు కలిపి పనిచేయడం చాలా అవసమరమని సెర్గియా గోర్ పిలుపునిచ్చారు. అంతకముందు వైట్ హౌస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా మీడియాతో మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల వల్ల ఇంధన సరఫరాకు అంతరాయం కలుగుతుందని, అందులో భాగంగానే రష్యా నుంచి చమురును కొనుగోలు చేసేందుకు అమెరికా అనుమతి ఇచ్చిందన్నారు. స్వల్ప కాలం మాత్రమే పర్మిషన్ ఇచ్చినప్పటికీ.. దీని వల్ల రష్యాకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో దీని గురించి తాను మాట్లాడానని, ట్రెజరీ కార్యదర్శి, జాతీయ భద్రతా బృందంతో చర్చల తర్వాత ఈ నిర్ణయానికి వచ్చామని తెలిపారు. భారత్ తమకు మంచి మిత్రదేశమని, అందుకే చమురు సరఫరాలో అంతరాయం క్రమంలో రష్యా నుంచి కొనుగోలు చేసుకునేందుకు తాత్కాలికంగా అంగీకరించామని పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసుకునేందుకు భారత్‌కు 30 రోజుల పాటు అమెరికా అనుమతి ఇచ్చింది. అటు హార్ముజ్ జలసంధి ద్వారా ఇంధన సరఫరాను నిరోధించడంలో ఇరాన్ చేసే చర్యను అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌కు వ్యతిరేకంగా తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. హార్ముజ్ జలసంధిలో మందుపాతరలు ఉంచకుండా ఉండాలని, వాటిని తొలించకపోతే సైనిక పరిణామాలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. ఏమైనా మందుపాతరలు ఉంటే వాటిని తొలగించాలని, లేకపోతే తీవ్రమైన పరిణామాలు ఉంటాయన్నారు. మునుపెన్నడూ చూడని స్థాయిలో పరిణామాలు ఉంటాయని, క్షిపణులను ప్రయోగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కాగా ఇరాన్ గల్ఫ్ దేశాలైన యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, బహ్రెయిన్, జోర్డాన్‌లోని అమెరికా స్థావరాలు, రాయబార కార్యాలయాలపై దాడులు చేస్తోంది.

## వరల్డ్ గోల్డ్ క్యాపిటల్ అని ఏ నగరాన్ని అంటారో తెలుసా..? భూమిపై సగం బంగారం ఇక్కడి నుంచే!




బంగారం ఎల్లప్పుడూ ప్రపంచంలోనే అత్యంత విలువైన లోహం. సామ్రాజ్యాలను నిర్మిస్తుంది. ఆర్థిక వ్యవస్థలను నిలబెడుతుంది. ఇక, మన భారతదేశంలో బంగారాన్ని కుటుంబ వారసత్వ సంపదలాగా భద్రపరుస్తారు. కానీ, ప్రపంచంలోనే బంగారు రాజధాని ఏదో మీకు తెలుసా? అంటే దాదాపుగా అందరూ కర్ణాటకలోని కోలార్ అనుకుంటారు.. కానీ, అది వాస్తవం కాదు...మరీ గోల్డ్ క్యాపిటల్ సిటీగా పిలిచే ఆ నగరం ఏది..? ఎక్కడ ఉందో ఇప్పుడు తెలుసుకుందాం... ప్రపంచంలో బంగారం అంటే చాలా మందికి ముందుగా గుర్తొచ్చేది భారతదేశంలోని కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్. కానీ, గోల్డ్ క్యాపిటల్ సిటీ అంటే.. కర్ణాటక కాదు.. ఈ భూమిపై సగం బంగారం ఉత్పత్తి చేసే నగరం మరొకటి ఉంది. అదే ప్రపంచ బంగారు రాజధాని..ఇక్కడే ప్రపంచంలోని బంగారంలో దాదాపు 40శాతం ఉత్పత్తి అవుతుంది. ప్రపంచంలో అసలైన గోల్డ్ క్యాపిటల్ గా గుర్తింపు పొందిన నగరం దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్. ఒకప్పుడు ఈ నగరం భూమిపై లభించిన బంగారంలో దాదాపు సగానికి సమానమైన ఉత్పత్తిని అందించినట్లు చరిత్ర చెబుతోంది. 1886లో జోహన్నెస్‌బర్గ్ ప్రాంతంలోని విట్‌వాటర్‌స్రాండ్ ప్రాంతంలో భారీ బంగారు నిల్వలు కనుగొన్నారు. ఈ ఆవిష్కరణ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది. ఆ సమయంలో ప్రపంచం నలుమూలల నుంచి వేలాది మంది ఇక్కడికి వచ్చి బంగారం తవ్వకాలలో పాల్గొన్నారు. ఈ సంఘటనతో జోహన్నెస్‌బర్గ్ చిన్న పట్టణం నుంచి వేగంగా అభివృద్ధి చెంది పెద్ద నగరంగా మారింది. విట్‌వాటర్‌స్రాండ్ బంగారు గనులు ప్రపంచంలోనే అత్యంత సమృద్ధిగా ఉన్న గనులుగా గుర్తింపు పొందాయి. కొన్ని అంచనాల ప్రకారం, భూమిపై ఇప్పటివరకు తవ్విన మొత్తం బంగారంలో సుమారు 40 నుంచి 50 శాతం వరకు ఈ ప్రాంతం నుంచే లభించిందని చెబుతారు. అందుకే జోహన్నెస్‌బర్గ్‌ను సిటీ ఆఫ్ గోల్డ్ లేదా వరల్డ్ గోల్డ్ క్యాపిటల్ అని కూడా పిలుస్తారు. ఈ గనుల వల్ల దక్షిణాఫ్రికా ఆర్థిక వ్యవస్థకు కూడా భారీ లాభం కలిగింది. బంగారం తవ్వకాల కారణంగా అక్కడ పరిశ్రమలు, రవాణా, వ్యాపారం వంటి రంగాలు వేగంగా అభివృద్ధి చెందాయి. జోహన్నెస్‌బర్గ్ త్వరగా దేశంలోనే అతిపెద్ద నగరాలలో ఒకటిగా మారింది. అయితే బంగారం తవ్వకాలతో పాటు అనేక సమస్యలు కూడా తలెత్తాయి. గనుల్లో పనిచేసే కార్మికులు తీవ్రమైన శ్రమకు గురయ్యారు. కొన్నిచోట్ల ప్రమాదాలు కూడా జరిగాయి. అయినప్పటికీ, ఈ ప్రాంతం ప్రపంచ బంగారం చరిత్రలో ఒక కీలక స్థానం సంపాదించింది. జోహన్నెస్‌బర్గ్ అక్కడి గనులకు మాత్రమే కాకుండా దాని పచ్చదనానికి కూడా ప్రసిద్ధి చెందింది. 10 మిలియన్లకు పైగా చెట్లతో ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మానవ నిర్మిత పట్టణ అడవిని కలిగి ఉంది. భూమిపై బంగారు నిల్వలలో దాదాపు సగం ఇప్పటికీ విట్వాటర్‌స్రాండ్ బేసిన్‌లో లోతుల్లో దాగి ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జోహన్నెస్‌బర్గ్‌లో పాత గనుల్లో చాలావరకు మూసివేయబడినా, ఈ నగరం ఇప్పటికీ ప్రపంచ బంగారం చరిత్రకు ప్రతీకగా నిలుస్తోంది. బంగారం కోసం ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల కథలు, గనుల చరిత్ర ఈ నగరాన్ని ప్రత్యేకంగా నిలబెట్టాయి.

## వార్నీ..! ఇంత కథ ఉందా..ఈ బబుల్ ర్యాప్ ఎందుకు తయారు చేశారో తెలిస్తే అవాక్కే



ఇప్పుడంతా వస్తువులను సురక్షితంగా ప్యాక్ చేయడానికి విస్తృతంగా ఉపయోగిస్తున్న బబుల్ ర్యాప్ గురించి చాలామందికి తెలుసు. కానీ, ఇది మొదట ప్యాకేజింగ్ కోసం తయారు చేయలేదని తెలిస్తే ఆశ్చర్యపోతారు..ఇంతకీ ఈ బబుల్ ర్యాప్ దేని కోసం తయారు చేశారు.. దాని వెనుక ఉన్న ఆసక్తికరమైన, ఆశ్చర్యకరమైన కథేంటో ఇక్కడ చూద్దాం.. బబుల్ ర్యాప్ పాపింగ్ చేయడం, ఆ సౌండ్లు వినడం చాలా మందికి వింతైన కోరిక..పిల్లలు పెద్దలు అనే తేడా లేకుండా అందరూ ఈ బబుల్స్ పాపింగ్ చేయటానికి ఇష్టపడతారు. ప్యాకేజీలో బబుల్ ర్యాప్ కనిపించగానే.. ప్రజలు దానిని పాపింగ్ చేయకుండా ఉండలేరు. ఇది చిన్న గాలి నిండిన బుడగలతో ఆడుకోవడం లాంటిది. ఇప్పుడంతా వస్తువులను సురక్షితంగా ప్యాక్ చేయడానికి విస్తృతంగా ఉపయోగిస్తున్న బబుల్ ర్యాప్ గురించి చాలామందికి తెలుసు. కానీ, ఇది మొదట ప్యాకేజింగ్ కోసం తయారు చేయలేదని తెలిస్తే ఆశ్చర్యపోతారు..ఇంతకీ ఈ బబుల్ ర్యాప్ దేని కోసం తయారు చేశారు.. దాని వెనుక ఉన్న ఆసక్తికరమైన, ఆశ్చర్యకరమైన కథేంటో ఇక్కడ చూద్దాం.. వాస్తవానికి 1957లో అమెరికాకు చెందిన ఇంజినీర్లు అల్ఫ్రెడ్ ఫీల్డింగ్, మార్క్ చావానెస్ ఒక కొత్త రకమైన వాల్ డెకరేషన్ తయారు చేయాలని ప్రయత్నించారు. అందుకోసం రెండు ప్లాస్టిక్ షీట్ల మధ్య గాలి బుడగలు ఉండేలా తయారు చేశారు. ఇది గోడలకు అందంగా కనిపిస్తుందని భావించారు. కానీ, మార్కెట్లో దీనికి పెద్దగా ఆదరణ లభించలేదు. వాల్‌పేపర్‌గా ఈ ఆలోచన ఫేయిల్ అయింది. ఆ తర్వాత అదే పదార్థాన్ని ఇన్సులేషన్ మెటీరియల్గా ఉపయోగించాలని కూడా ప్రయత్నించారు. అయితే, ఆ ప్రయత్నం కూడా పెద్దగా విజయవంతం కాలేదు. ఇలా రెండు సార్లు విఫలమైన తర్వాత, ఈ గాలి బుడగలతో ఉన్న ప్లాస్టిక్ షీట్ వస్తువుల రవాణా సమయంలో సురక్షితంగా ఉంచడానికి ఉపయోగపడుతుందని వారు గుర్తించారు. ముఖ్యంగా సున్నితమైన వస్తువులు పగలకుండా ఉండేందుకు ఇది చాలా సహాయపడింది. కొన్ని సంవత్సరాల తరువాత 1960 లో అతని కంపెనీ సీల్డ్ ఎయిర్ కార్పొరేషన్ స్థాపించబడింది. అదే సమయంలో తన కొత్త 1401 మెయిన్‌ఫ్రేమ్ కంప్యూటర్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ కంప్యూటర్ చాలా ఖరీదైనది. పెళుసుగా ఉండటం వలన సురక్షితమైన రవాణా ఒక ముఖ్యమైన సవాలుగా మారింది. అప్పుడు సీల్డ్ ఎయిర్ బృందం వారి బబుల్ ర్యాప్ ప్యాకేజింగ్‌ను కి ప్రదర్శించింది. అక్కడినుంచి బబుల్ ర్యాప్‌ను ప్యాకేజింగ్ మెటీరియల్‌గా తయారు చేసి ప్రపంచవ్యాప్తంగా విక్రయించడం ప్రారంభించారు. మొదటిగా కంప్యూటర్ తయారీ సంస్థ తమ కంప్యూటర్లను రవాణా చేయడానికి బబుల్ ర్యాప్‌ను ఉపయోగించింది. ఆ తర్వాత ఇది వేగంగా ప్రాచుర్యం పొందింది. వాల్‌పేపర్‌గా తయారై ఫెయిల్ అయిన బబుల్ ర్యాప్ అతి త్వరలోనే ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన ప్యాకేజింగ్ మెటీరియల్‌గా మారింది. దాని విజయం ఈ ఉత్పత్తికి కొత్త గుర్తింపును ఇచ్చింది. మొత్తం పరిశ్రమకు నాంది పలికింది. నేడు బబుల్ ర్యాప్ అనే పేరు రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్, కానీ అది చాలా ప్రజాదరణ పొందింది. దీనిని ప్రపంచవ్యాప్తంగా ఒక సాధారణ పదంగా ఉపయోగిస్తున్నారు. బబుల్ ర్యాప్ ప్రత్యేకత ఏమిటంటే, ఇందులో ఉండే గాలి బుడగలు వస్తువులపై పడే షాక్‌ను తగ్గిస్తాయి. దీంతో గాజు వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, గృహోపకరణాలు వంటి వాటిని సురక్షితంగా తరలించవచ్చు. అందుకే ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం పొందిన ప్యాకేజింగ్ పదార్థంగా మారింది. ఇంకో ఆసక్తికర విషయం ఏమిటంటే, బబుల్ ర్యాప్‌లోని గాలి బుడగలను పగలగొట్టడం చాలా మందికి సరదాగా అనిపిస్తుంది. ఈ సరదా కారణంగా ప్రతి సంవత్సరం జనవరి చివరి సోమవారం రోజును బబుల్ ర్యాప్ అప్రీషియేషన్ డే గా కూడా జరుపుకుంటారు. మొత్తానికి వాల్‌పేపర్‌గా ప్రారంభమైన ఒక చిన్న ప్రయోగం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది వస్తువులను రక్షించే ప్రముఖ ప్యాకేజింగ్ పదార్థంగా మారడం నిజంగా ఆశ్చర్యకరమైన విషయం.

## రైల్వే ప్రయాణికులకు షాకింగ్ న్యూస్.. గ్యాస్ కొరత వేళ రైల్వేశాఖ సంచలన నిర్ణయం..?



రైల్వే ప్రయాణికులకు షాక్ తగలనుంది. రైళ్లల్లో క్యాటరింగ్ సర్వీసులను దీంతో క్యాటరింగ్ సర్వీసులను కొన్ని రోజుల పాటు ఆపేయాలని రైల్వేశాఖ కొన్ని రోజుల పాటు నిలిపివేయాలని రైల్వేశాఖ భావిస్తోన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇది పరిశీలనలో ఉండగా.. త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనున్నారు.గ గ్యాస్ కొరత క్రమంలో రైలవ్ వర్గాలు ఈ నిర్ణయం తీసుకోనున్నాయి. గల్ఫ్ దేశాల్లో యుద్ధ ప్రభావంతో అక్కడి నుంచి రావాల్సిన సరఫరా నిలిచిపోవడంతో దేశంలో గ్యాస్ సంక్షోభం తీవ్ర స్థాయిలో ఏర్పడింది. దేశంలోని హోటల్స్, రెస్టారెంట్లపై ఇది ప్రభావం చూపుతుండగా.. రైల్వే క్యాటరింగ్ సేవలపై కూడా ఎఫెక్ట్ పడింది. రైళ్లల్లో తాజా ఆహారాన్ని ప్రయాణికులకు రైల్వేశాఖ సరఫరా చేస్తోంది. అయితే గ్యాస్ కొరత వల్ల ఆహార పదార్థాలను వండటంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. భావిస్తోన్నట్లు సమాచారం. అయితే రైల్వే బోర్డు దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్లో టికెట్‌తో పాటు ఫుడ్ బుక్ చేసుకున్నవారికి రైళ్లల్లోనే తాజా ఆహార పదార్థాలను అందిస్తున్నారు. క్యాటరింగ్ సర్వీసులను నిలిపివేస్తే.. ఫుడ్ బుక్ చేసుకున్నవారికి ఐఆర్‌సీటీసీ రీఫండ్ ఇవ్వనుంది.

**క్యాటరింగ్ సేవలు నిలిపివేత..?**

రైల్వే ప్రయాణికులకు అందించే ఫుడ్ ఐఆర్‌సీటీసీ బేస్ కిచెన్‌లో తయారవుతుంది. దీనిని పాంట్రీ కార్లకు పంపించే ముందు తయారుచేస్తారు. ప్రతీ రోజు ఐఆర్‌సీటీసీ బేస్ కిచెన్, ఆన్ బోర్డ్ క్యాటరింగ్ సిస్టమ్‌ల ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 17 లక్షల భోజనాలు అందిస్తున్నారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరా ఇలాగే కొనసాగితే క్యాటరింగ్ సేవలను నిలిపివేయాలని ఐఆర్‌సీటీసీ వర్గాలు భావిస్తున్నాయి. ఎల్పీజీ లభ్యతలో అంతరాయం కలిగితే భోజనం తయారీ, రైళ్లకు సరఫరాపై ప్రభావం చూపుతుందని రైల్వే అధికారులు చెబుతున్నారు. ప్రయాణికులు ఇప్పటికే భోజనం బుక్ చేసుకుని ఉంటే తిరిగి వాటికి డబ్బులు చెల్లిస్తామని అన్నారు. ఇప్పటికే గ్యాస్ కొరత వల్ల ప్రపంచవ్యాప్తంగా అన్ని నగరాలు, పట్టణాల్లో హోటల్స్, రెస్టారెంట్లు మూతపడుతున్నాయి. దీంతో వ్యాపారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. అదే తరహాలో రైల్వేశాఖపై కూడా ఇది ప్రభావం చూపనుంది.

**రైల్వే స్టేషన్లలో ఇండక్షన్ స్టవ్‌లు**

ఇక వంట గ్యాస్ కొరత క్రమంలో ప్రయాణికులకు ఆహార సేవల్లో అంతరాయం కలగకుండా ఐఆర్‌సీటీసీ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. రైల్వే స్టేషన్లలోని క్యాటరింగ్ యూనిట్లు, ఫుడ్ ప్లాజాలకు కీలక ఆదేశాలిచ్చింది. మైక్రోవేవ్, ఇండక్షన్ కుక్కర్లను వినియోగించాలని సూచించింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చూసుకోవాలని తెలిపింది. రైల్వే స్టేషన్లలోని క్యాటరింగ్ యూనిట్లు రెడీ టు ఈట్ ఆహారాన్ని నిల్వ చేసుకోవాలని సూచించింది. ప్రయాణికులకు ఆహారం, పానీయాల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. రైల్వే స్టేషన్లలోని క్యాటరింగ్ యూనిట్లు, ఫుడ్ ప్లాజాలు అన్నీ ఈ ఆదేశాలను పాటించాలని సూచించింది. రైల్వే స్టేషన్లలో జన్ ఆహారర్ వంటి అవుట్లెట్లలో సాధారణ కార్యకలాపాలు జరిగేలా చేసేందుకు ఐఆర్‌సీటీసీ నిర్ణయం తీసుకుంది.

